తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
హైదరాబాద్ - రంగారెడ్డి
మేడ్చల్ మల్కాజిగిరి వికారాబాద్
గురువారం
2 మే 2024
పేజీలు : 08
Follow :





# సికింద్రాబాద్‌లో బంపర్ మెజార్టీ

## కాంగ్రెస్ గ్యారెంటీలే గెలిపిస్తాయి

- బిఆర్ఎస్‌లో స్వేచ్ఛను కోల్పోయా
- అంజన్‌కుమార్‌తో కలసి ప్రచారంలో దానం

**హైదరాబాద్, మే 01 (జనం సాక్షి):** సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం నుంచి రెండు లక్షల ఓట్ల మెజారిటీతో విజయం సాధిస్తానని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి దానం నాగేందర్ తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తనపై నమ్మకంతో సికింద్రాబాద్ ఎంపీ అభ్యర్థిగా నిలబెట్టారని, ఆయన నమ్మకాన్ని వమ్ము చేయకుండా సికింద్రాబాద్‌లో గెలిచి కాంగ్రెస్ జెండా ఎగురవేస్తానన్నారు. మాజీ ఎంపీ అంజన్‌కుమార్ యాదవ్ చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు తన గెలుపునకు దోహదపడతాయని అన్నారు. దానం బుధవారం ముషీరాబాద్ నియోజకవర్గంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ముందుగా బాకారం బొమ్మలగుడిలో పూజలు చేసి జీపుయాత్ర చేస్తూ పలు బస్తీల్లో ఓటర్లను కలిసి కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని అభ్యర్థించారు. రిసాలగడ్డ కార్నర్ మీటింగ్‌లో ఆయన మాట్లాడుతూ.. మాట్లాడుతూ.. బీజేపీ, బీఆర్ఎస్‌ల మోసపూరిత మాటలను నమ్మవద్దని ప్రజలకు సూచించారు. అన్ని వర్గాల ప్రజల ప్రయోజనాలు, హక్కుల కోసం పాటుపడే కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇవ్వాలని కోరారు. ముషీరాబాద్ నియోజకవర్గం నుంచి అత్యధిక ఓట్లు దానంకు వస్తాయని ధీమా వ్యక్తం చేశారు. పార్టీ మిగితా 6లో

## వాడవాడల ఘనంగా మే డే వేడుకలు

- రాబోయే ఎన్నికలలో కార్మిక వ్యతిరేక బిజెపి ప్రభుత్వాన్ని ఓడించాలి
- ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించాలి
- సిఐటియు మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి జె.చంద్రశేఖర్



## ఎన్నికల శిక్షణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

- పోలింగ్‌లో పిఓ ఎపిఓలదే కీలక బాధ్యత
- సహాయ రిటర్నింగ్ అధికారి ఆర్డీవో ఎం శ్రీనివాసరావు




**తాండూరు మే 1(జనంసాక్షి) :** ఎన్నికల శిక్షణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని సహాయ రిటర్నింగ్ అధికారి ఆర్డీవో ఎం. శ్రీనివాసరావు పేర్కొన్నారు. బుధవారం పట్టణంలోని ప్రభుత్వ నంబర్ 1 పాఠశాలలో పార్లమెంటు ఎన్నికలలో విధులు నిర్వహించబోయే మిగితా 2లో



## సిఎం రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌కి వనస్థలిపురం డివిజన్ కార్పొరేటర్ రావుల వెంకటేశ్వర్ రెడ్డి

**ఎల్‌బినగర్ మే 1(జనం సాక్షి) :** వనస్థలిపురం డివిజన్ కార్పొరేటర్ రావుల వెంకటేశ్వర్ రెడ్డి కాంగ్రెస్ తోనే ప్రజా సంక్షేమమని, కాంగ్రెస్ పార్టీ చేపట్టిన సంక్షేమానికి ఆకర్షితులై పీసీసీ అధ్యక్షులు, సీఎం రేవంత్ రెడ్డి గారి సమక్షంలో కాంగ్రెస్ లో చేరారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కి గౌడ్ గారు, తెలంగాణ రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రాంరెడ్డి ఫ్లోర్ లీడర్ ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి , పార్టీ నేతలు ముద్దగొని రామ్మోహన్ గౌడ్ ఎల్బీనగర్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గుర్రం శ్యామ్ చరణ్ రెడ్డి, మెరుగు రమేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పార్లమెంట్ ఎన్నికలను పూర్తి సమర్థతతో నిర్వహించాలి

ఎన్నికల పరిశీలకులు రాజేందర్ కుమార్ కటారియా



**శేరిలింగంపల్లి, మే 01(జనంసాక్షి) :** రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న పార్లమెంటు ఎన్నికలలో భాగంగా మే 13న నిర్వహించ తలపెట్టిన ఎన్నికలను ప్రతి ఉద్యోగి తమ విద్యుక్త ధర్మాన్ని నిర్వర్తిస్తూ సమర్ధవంతంగా ముగిసింది ఒక ప్రత్యేక చొరవ చూపాలని ఎన్నికల పరిశీలకులు రాజేంద్రకుమార్ కటారియా పిలుపునిచ్చారు. ఈ మేరకు మిగితా 2లో

## జమ్మిగడ్డలో కాంగ్రెస్ విస్తృత ప్రచారం

- కాంగ్రెస్ అభ్యర్థి సునీత మహేందర్‌రెడ్డికే ఓటు వేయండి
- ఉప్పల్ నియోజకవర్గం ఇంఛార్జి మందముల పరమేశ్వర్‌రెడ్డి





ఏఎస్‌రావ్ నగర్‌లో ఫోరం ఫర్ ఇంప్రూవింగ్ థింగ్స్ సమావేశంలో ఈటల

# ఏఎస్‌రావ్ నగర్‌లో ఫోరం ఫర్ ఇంప్రూవింగ్ థింగ్స్ సమావేశంలో ఈటల

**కాప్రా, మే 1 (జనంసాక్షి)**
మోదీ కి ఎందుకు ఓటు వేయాలని డిబేట్ దేశవ్యాప్తంగా జరుగుతోంది. నేను చిన్నతనంలో విద్యార్థి దశ నుండి రాజకీయాలను చూస్తున్నాను. ఎప్పుడూ సంకీర్ణ రాజకీయాలే ఉండేవి. నేడు రాజకీయాలలో మంచి మార్పులు కనిపిస్తున్నాయి. లోక్‌సత్తా నాయకుడు జయప్రకాశ్ నారాయణ వంటి వారు కూడా ప్రధాని మోదీని బలపరుస్తున్నందుకు చాలా ఆనందంగా ఉంది అని ఈటల రాజేందర్ అన్నారు. బుధవారం ఫోరం ఫర్ ఇంప్రూవింగ్ థింగ్స్ (ఎఫ్ ఐ టి) ఆధ్వర్యంలో డాక్టర్ ఏఎస్ రావు నగర్ లో ఏర్పాటు చేసిన సమావేశానికి లోక్సత్తా అధినేత జయప్రకాష్ నారాయణ, ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్ తో పాటు, బిజెపి మల్కాజ్గిరి ఎంపీ అభ్యర్థి ఈటల రాజేందర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేసీఆర్‌కు ప్రధాని మోదీని విమర్శించడానికి ఏడేళ్లు పట్టింది. కానీ రేవంత్ రెడ్డికి మూడు నెలలు మాత్రమే పట్టింది. ప్రధాని మోదీని విమర్శించిన వారి గతేమయ్యిందో మనకు తెలుసు అన్నారు. ప్రధాని మోదీ మామూలు వ్యక్తి కాదు. అతడు ఒక శక్తి. ఎన్నాళ్లుగానో పేరుపొందిన బీజేపీ పార్టీలో సీటు సంపాదించడమే కాదు. మొదటి సారి ఎమ్మెల్యే అయినప్పుడే గుజరాత్ వంటి పెద్ద రాష్ట్రానికి ముఖ్యమంత్రి అయ్యారు మోదీ. గుజరాత్ మోడల్‌లో దేశాన్ని అభివృద్ధి చేయాలని బీజేపీ అధిష్టానం ఆయనను అభ్యర్థిస్తే దేశ రాజకీయాలలో కాలు పెట్టారు. ఇక్కడా అదే విచిత్రం మొదటి సారి ఎంపీగా గెలుస్తూనే ప్రధాని పదవిని అలంకరించారు. బీజేపీ పార్టీ 273 సీట్లు 2014లో సాధించింది. అంతేకాదు 2019లో మరోసారి ప్రధానిగా 300 పై చిలుకు సీట్లు సాధించారు. యధారాజా తథా ప్రజా అన్నట్లు ప్రజలందరూ కూడా ఎలాంటి అవినీతి లేకుండా నిజాయితీగా ఓట్లు వేసి, వారసత్వరాజకీయాలను తరిమి కోట్టారు. మోదీ ఏనాడూ అమలు కాని హామీలు ఇవ్వలేదు. సముద్రగర్భంలో పుట్టిన కెరటాలు తీరాన్ని ఎలా తాకుతాయో, ప్రజాగర్భంలో పుట్టిన నినాదం ఔరేక్బార్ మోదీ సర్కార్, అబ్ కి బార్ చార్ సౌ పార్. ఒకప్పుడు గొప్ప దేశంగా విలసిల్లిన భారత్‌ను మళ్లీ విశ్వగురు స్థానంలో నిలబెట్టారు ప్రధాని మోదీ. మూడవ ప్రపంచ దేశంగా ఉండే భారత్‌ను నేడు ప్రపంచంలోనే ఐదవ అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా నిలబెట్టారు ప్రధాని మోదీ. నరేంద్రమోదీకి ఎందుకు ఓటు వేయాలో రష్యా-ఉక్రెయిన్ యుద్ధంలో చిక్కుకున్న విద్యార్థుల తల్లిదండ్రులను అడగండి చెప్తారు. జీ-20 సమావేశాల తర్వాత భారతదేశం ప్రపంచంలోనే గొప్ప పేరు సంపాదించుకోవడంలో మోదీ పాత్ర ఎంతో ఉంది. అమెరికా పార్లమెంటులో ప్రధాని మోదీ మాట్లాడితే అమెరికా సెనెటర్లు లేచి చప్పట్లు కొట్టడం మనకు తెలుసు. నాయకునికి సమాజం పట్ల, ప్రజల పట్ల, దేశం పట్ల ఎంత కమిట్‌మెంట్ ఉందనేది మోదీని చూస్తే తెలుస్తుంది. ఆయన ఒకటే చెప్తారు. బతికితే మీకోసం బ్రతుకుతా, చనిపోతే మీకోసం చనిపోతా అంటారు ప్రధాని మోదీ. భారత్ నేడు ఇతర దేశాలు కన్నెత్తి చూడలేని పరిస్థిలో ఉంది. గతంలో ప్రతీ వస్తువూ ఇది ఇంపోర్టెడ్ అని గొప్పగా చెప్పుకునే వస్తువులు నేడు మేకిన్ ఇండియా, మేడిన్ ఇండియా స్ఫూర్తితో దేశంలోనే ఉత్పత్తి అవుతున్నాయి. నేడు దేశంలోని రైల్వే స్టేషన్లు, బస్సు స్టేషన్లు ఆధునిక సౌకర్యాలతో అంతర్జాతీయ స్థాయిలో రూపుదిద్దుకుంటున్నాయి. ఎయిమ్స్ ఆసుపత్రులు గతలో 3 మాత్రమే ఉండేవి. కానీ ఇప్పుడి 17కు చేరాయి. మన సంస్కృతికి, సంప్రదాయాలకు ముప్పు తెచ్చే అంశాలను పక్కకి నెట్టి, దేశాభివృద్ధి కోసం కలిసి కట్టుగా పని చేద్దాం. మోదీ గారిని గెలిపించుకుంటే మన దేశం ఇంకెంతో అభివృద్ధి చెందుతుంది. అచ్చమైన తెలంగాణ బిడ్డనైన నన్ను ఇతర పార్టీల వారు ఎక్కడ నుండి వచ్చావని అడుగుతున్నారు బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల వారు. నేను పక్కా లోకల్. ఇక్కడ పుట్టి పెరిగిన వాడిని. నన్నుమల్కాజ్‌గిరి ఎంపీగా, మోదీని ప్రధానిగా కమలం పువ్వు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరుకుంటున్నాను.

### ఎన్నికల శిక్షణ కార్యక్రమాన్ని

# సద్వినియోగం చేసుకోవాలి

ప్రిసైడింగ్ అధికారులకు, సహాయ ప్రిసైడింగ్ అధికారులకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్.డి.ఓ మాట్లాడుతూ పార్లమెంటు ఎన్నికలలో ప్రిసైడింగ్ అధికారులు, సహాయ ప్రిసైడింగ్ అధికారులు పారదర్శకతతో పనిచేసి, ఎన్నికలను విజయవంతం చేయాలని సూచించారు. ఏవైనా సందేహాలు ఉంటే మాస్టర్ ట్రైనర్ల వద్ద సందేహాలను నివృత్తి చేసుకోవాలని తెలిపారు. మొదటి రోజు 250 పోలింగ్ సిబ్బందికి గాను 234 మంది పోలింగ్ సిబ్బంది శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్నారు .గైర్హాజరు అయిన పోలింగ్ సిబ్బంది16, నేటి శిక్షణా కార్య క్రమానికి హాజరు కాగలరని ఎడల, వారిపై శాఖా పరమైన చర్యలు తీసుకోనుటకు జిల్లా కలెక్టర్ కి నివేదించబడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్లు తారా సింగ్, కిషన్, మునిరుద్దీన్, మాస్టర్ ట్రైనర్లు, సెక్టార్ అధికారులు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## పార్లమెంట్ ఎన్నికలను పూర్తి సమర్థతతో నిర్వహించాలి

బుధవారం శేరిలింగంపల్లి నియోజకవర్గం నిజాంపేట్ పరిధి రిషి యుబిఆర్ ఉమెన్స్ డిగ్రీ కళాశాలలో ప్రిసైడింగ్ అధికారులు, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులకు ఏర్పాటు చేసిన ఒకరోజు శిక్షణా తరగతులకు రంగారెడ్డి జిల్లా అసిస్టెంట్ రిటర్నింగ్ ఆఫీసర్ స్నేహ శబరిష్, అడిషనల్ కలెక్టర్ ప్రతిమ సింగ్ తో కలిసి కటారియా పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యావత్ దేశం పార్లమెంటు ఎన్నికలను ఎంతో ప్రతిష్టగా తీసుకుందని, ఇందులో భాగంగానే తాము కూడా మే 13న జరిగే పార్లమెంటు ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించడానికి తగిన ప్రణాళికలతో ముందుకు సాగుతున్నామని అన్నారు. బుధ, గురువారాల్లో శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధి ప్రిసైడింగ్ ఆఫీసర్స్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ ఆఫీసర్స్ స్థాయి అధికారులకు ఎన్నికల శిక్షణా తరగతులు కొనసాగుతున్నాయని, ఎక్కడ ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లను పకడ్బందీగా చూసుకోవాలని, మంచి వాతావరణం లో శిక్షణా తరగతులు పూర్తి కావాలని సంబంధిత అధికారులను ఆదేశించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వాడవాడల ఘనంగా మే డే వేడుకలు

- రాబోయే ఎన్నికలలో కార్మిక వ్యతిరేక బిజెపి ప్రభుత్వాన్ని ఓడించాలి
- ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించాలి
- సిఐటియు మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి జె.చంద్రశేఖర్









**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మే 01 (జనంసాక్షి) :** ప్రపంచవ్యాప్తంగా జరుగుతున్న కార్మికవర్గం పండుగ మేడే విజయవంతంగా జరుగుతుంది అన్ని సిఐటియు మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి జె.చంద్రశేఖర్ తెలిపారు. 138 వ మే డే కార్మికుల దినోత్సవం సిఐటియు ఆధ్వర్యంలో మేడ్చల్ జిల్లా లోని పారిశ్రామిక వాడలో మేడే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి జె.చంద్రశేఖర్ మాట్లాడుతూ.. కార్మికరాజ్యం వచ్చినప్పుడే, కార్మికులకు పూర్తి హక్కులను రక్షించుకోలగుతామని, పటిష్టంగా అమలు జరుగుతాయన్నారు. ప్రస్తుతం నరేంద్రమోడీ ప్రభుత్వం ఇప్పటికే కార్మికులకు ద్రోహం చేసే విధంగా, కార్మికచట్టాలన్నీ యజమానులకు అనుకూలంగా మార్చివేసిందన్నారు. దేశంలో ఉండే ప్రభుత్వ రంగ సంస్థలను సైతం అంబానీ, అధానీ, జిందాల్ వంటి కార్పొరేట్ సంస్థలకు కట్టబెడుతుందన్నారు. రాజ్యాంగ హక్కులకు భంగం కలిగిస్తుంద న్నారు. ఇటువంటి కార్మిక వ్యతిరేక ప్రభుత్వానికి సార్వత్రిక ఎన్నికల్లో గుణపాఠం చెప్పాలని కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలో కార్మిక లేబర్‌కోడ్స్ రద్దుచేస్తామని, ప్రభుత్వరంగ సంస్థలు ప్రైవేటీకరించమని, కనీస వేతనాలు అమలు చేస్తామని చెబుతున్న సిపిఎం, సిపిఐ, కాంగ్రెస్, ఆప్ పార్టీల తో కూడిన ఇండియా కూటమిని గెలిపించుకోవాల్సిన అవసరాన్ని గుర్తుజేసారు.

**చర్లపల్లి పారిశ్రామిక వాడలో...**
138 వ మే డే కార్మికుల దినోత్సవం సిఐటియు ఆధ్వర్యంలో చర్లపల్లి పారిశ్రామిక ప్రాంతంలో చల్లపల్లి ఇండస్ట్రియల్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.
ఈకార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి జె.చంద్రశేఖర్, చర్లపల్లి ఇండస్ట్రియల్ ఎంప్లాయిస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి జి.శ్రీనివాసులు పలు పరిశ్రమల మందు మే డే దినోత్సవం సందర్భంగా జెండా విస్కరణలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. స్వాతంత్రానికి ముందు నుండి కార్మికులు సాధించుకున్న 44 కార్మిక చట్టాలను, నాలుగు కోడలుగా మార్చి, కార్మికులను కట్టు బానిసలుగా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం చేసిందన్నారు. కార్పొరేట్ శక్తులకు కార్మికులను బానిసలుగా చేసేందుకు, ఎనిమిది గంటల పని దినాన్ని రద్దుచేసి, 10 గంటలు 12 గంటలు పని దినం తీసుకొస్తుంది అని అన్నారు. మూడవసారి నరేంద్ర మోడీ అధికారంలోకి వస్తే, కార్మిక చట్టాల నిర్వీర్యం చేసి, ఉద్యోగ భద్రత లేకుండా కార్మికులను నడిరోడ్డు మీదికి తీసుకొచ్చేందుకు, ప్రయత్నాలు చేస్తుందన్నారు. తమ హక్కుల కోసం పోరాటాలు చేస్తున్నటువంటి వారు, నినదించినటువంటి వారిని దేశద్రోహుల పేరుతో జైల్లో పెడుతున్నారని అన్నారు. కావున రాబోయే ఎన్నికలలో బిజెపి ప్రభుత్వాన్ని ఓడించాలని, ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించాలని ఈ సందర్భంగా వారు కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమములోఎపిరాక్ ఎంప్లాయిస్ ప్రధాన కార్యదర్శి బివి సత్యనారాయణ, గండూరి ఎంప్లాయిస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి జె.వెంకటేష్ 3డి ఫోమ్ కట్ ఎంప్లాయిస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి బి.ఆదాము, శివప్రా క్రెన్స్ ఆశీష్ ప్రధాన కార్యదర్శిలు పి.శ్రీనివాస్, ఆర్.శ్రీనివాసు,ఎస్పీఎం ప్రధాన కార్యదర్శి టి.నరసింహ, పైసలు కృప ప్రధాన కార్యదర్శి కె.బాలరాజు ఐక్యమ ప్రధాన కార్యదర్శి సంతోష్, నాయకులు మునిస్వామి, చారి, ఆంజనేయులు, బీమా కృష్ణారెడ్డి, మన్మధరావు, లక్ష్మీనారాయణ, నరసమ్మ , మరియమ్మ తదితరులు పాల్గొన్నారు.



**నాచారం పారిశ్రామిక వాడలో..**
ఎన్ ఐ ఈ యూ ఆధ్వర్యంలో 138వ మే డే శుభాకాంక్షలు..
ప్రపంచ కార్మికులారా ఏకంకండి.. మతోన్మాద విచ్ఛిన్నర శక్తులను ఓడించండి

**సిఐటియు రాష్ట్ర నాయకులు రాఘవరావు**
మే డే పోరాట స్ఫూర్తితో పెట్టుబడిదారులకు వ్యతిరేకంగా కార్మిక చట్టాలు కాపాడుకోవడం కై మే డే సందర్భంగా మతోన్మాద శక్తులను ఓడించాలని సిఐటియు రాష్ట్ర నాయకులు రాఘవరావు కార్మికులకు పిలుపునిచ్చారు. నాచారం ప్రాంతంలో మేడేను పురస్కరించుకొని సిఐటియు, నాచారం ఇండస్ట్రియల్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో 13 చోట్ల జెండాలను ఆవిష్కరించారు. ఈ జెండ కార్యక్రమాలకు వివిధ పరిశ్రమల కార్మికులు, వాయిత్ ఇండియా కంపెనీ వద్ద మేడే కార్యక్రమంలో సిఐటియు రాష్ట్ర నాయకులు రాఘవరావు జెండా ఆవిష్కరణ చేశారు. నాచారం ఇండస్ట్రియల్ ఎంప్లాయిస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి గణేష్ మాట్లాడుతూ.. మే డే స్ఫూర్తితో భవిష్యత్తులో కార్మిక వ్యతిరేక చట్టాలను వ్యతిరేకిస్తూ, కార్మిక వర్గాన్ని ఏకం చేసి, పోరాటాలు చేసి, ప్రభుత్వాన్ని వెనక్కి తిప్పి కొట్టాల్సిందిగా కార్మిక వర్గానికి విజ్ఞప్తి చేశారు. మేడే సందర్భంగా పలు పరిశ్రమల ముందు యునైటెడ్ స్పిరిట్స్ వాయిస్ టర్బో, తెలంగాణ ఫుడ్స్, కాకతీయ కెమికల్ ఇండస్ట్రియల్ మున్సిపల్ వర్కర్స్ బ్రో కంట్రోల్స్, శ్రీకృష్ణ ఫార్మ ఆర్ఎంసి నాచారం చౌరస్తా ఈ పరిశ్రమల నజెండా ఆవిష్కరణలు చేశారు. ఈ కార్యక్రమంలో కె.సత్యంగౌడ్, వై.శేఖర్ రెడ్డి, అబ్దుల్లా, ప్రభాకర్, నారాయణ రెడ్డి, బాలరాజు, అజయ్, సునీల్, రామకృష్ణ, ఉజ్జల్ బాబు, సుధాకర్, నర్సింగరావు, భాస్కర్, ఉపేందర్, రాము, రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.




# ఘనంగా మే డే వేడుకలు

**రాజేంద్రనగర్, మే1(జనం సాక్షి)** : మండల పరిధిలో సీఐటీయూ మేడే వేడుకలు ఘనంగా జరిగాయి. సందర్భంగా మండల పరిధిలో అనేక రంగాలకు సంబంధించినటువంటి సిఐటియు 25 జండాలు ఆవిష్కరించారు. అనంతరం సిఐటియు రంగారెడ్డి జిల్లా కాటేదాన్ కార్యాలయం ఎదుట సిఐటియు జెండా ఆవిష్కరణకు రంగారెడ్డి జిల్లా శ్రామిక మహిళా కన్వీనర్, జిల్లా కోశాధికారి జి. కవిత హాజరై జిల్లా కార్యాలయం వద్ద జెండా మండల పరిధిలో ఉన్నటువంటి ఆర్టీసీ డిపో ఎదుట జెండా ఆవిష్కరించారు. రాజేంద్ర నగర్ భవన నిర్మాణ కార్మిక సంఘం బిసిడబ్ల్యు నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్షులు స్వామి గురించిన సభ ను ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ ప్రపంచ కార్మికులారా ఏకంకండి మతోన్మాద బిజెపి విచ్చిన్నకర శక్తులను ఓడించండి దేశంలో మేడే పోరాటాల స్ఫూర్తితో పెట్టుబడుదారుల పాలక వర్గాల దోపిడీ మహిళలపై జరుగుతున్న దాడులు అణిచివేతలో దౌర్జన్యాలకు వ్యతిరేకంగా పోరాడే హక్కులు సాధించు వర్గ ఐక్యతను కాపాడుతూ శ్రామిక ప్రజలకు సీఐటీయూ రంగారెడ్డి జిల్లా కమిటీ అంతర్జాతీయ కార్మిక దినోత్సవం సందర్భంగా మే డే శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు జాజాల రుద్రకుమార్. జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ రామ్మోహన్ రావు, రాజేందర్ నగర్ మండలం సిపిఎం పార్టీ కార్యదర్శి భవన నిర్మాణ కార్మిక సంఘం రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు జి. కురుమయ్య . సిఐటియు జిల్లా నాయకురాలు పార్వతి.ఎన్ జంగయ్య. భాస్కర్. మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# తాగుబోతోడు పోయి.. వర్లుబోతోడు వచ్చాడు

- **సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై అందెల శ్రీరాములు తీవ్ర ఆగ్రహం**

మహేశ్వరం మే 1 (జనం సాక్షి )
మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్, ఎన్టీఆర్ నగర్ లో సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై అందెల శ్రీరాములు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆర్కేపురం డివిజన్ కార్పొరేటర్ రాధా ధీరజ్ రెడ్డి, అధ్యక్షులు ముంతా రాములుతో కలిసి మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అందెల శ్రీరాములు వ్యాఖ్యలు ఎన్టీఆర్ నగర్ వాసుల పట్టాల సమస్యను ఎప్పటిలోగా తీర్చుతారని ప్రశ్నించారు. గతంలో సీఎం కేసీఆర్ హామీ ఇచ్చి ఫామ్ హౌస్‌లో పడుకున్నాడని తెలంగాణ రాష్ట్రానికి తాగుబోతోడు పోయి... వర్లుబోతోడు వచ్చాడని అన్నారు. ఆర్కేపురం మెట్రో రైలు స్టేషన్ కు అష్టలక్ష్మి టెంపుల్ పేరు పెట్టాలని డిమాండ్ చేశారు.. సీఎం రేవంత్ రెడ్డి నిన్న మహేశ్వరం నియోజకవర్గానికి వచ్చినా...మీర్పేట్ కార్పొరేషన్ నుంచి 8 మంది కాంగ్రెస్ కార్పొరేటర్లు బీజేపీలో చేరారని. వంత పార్టీ కార్పొరేటర్లకే కాంగ్రెస్ పై విశ్వాసం ప్రజల్లో లేదని అన్నారు. నైతికంగా కాంగ్రెస్ అభ్యర్థులు ఓడిపోతున్నారని సీఎం రేవంత్ ఒప్పుకున్నారు. అందుకే కాంగ్రెస్ వాళ్లను గెలిపిస్తేనే సంక్షేమ పథకాలు అమలు చేస్తామని అంటున్నారు. ఫ్యాబ్ సిటి ఉద్యోగాలు, ఫార్మాసిటీ ఎత్తివేత, మెట్రో రైలు పొడిగింపుపై కాంగ్రెస్ నేతలుగందరగోళ ప్రకటనలు చేస్తున్నారు. అంబేద్కర్ కల్పించిన రిజర్వేషన్లు ఎట్టి పరిస్థితుల్లోనూ ఎత్తివేయమని బీజేపీ అగ్ర నేతలు చెబుతున్నా సీఎం రేవంత్ సహా కాంగ్రెస్ నేతలు వక్రీకరిస్తున్నారని ఎద్దేవా చేశారు .



మాజీమంత్రి సబితమ్మ, కార్తీక్ రెడ్డిలతో అంతర్గత ఒప్పందం, సంబంధాలు సీఎం రేవంత్ రెడ్డికి ఉన్నాయని అన్నారు. గ్రామాలకు ఇచ్చే నిధులు అన్ని కేంద్రానివే..రాష్ట్ర నిధులు ఎన్ని ఇచ్చావో చెప్పులని డిమాండ్ చేశారు. చేవెళ్ల ఎంపీగా కొండా విశ్వేశ్వరరెడ్డి విజయం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఆర్కేపురం డివిజన్ కార్పొరేటర్ రాధాధీరజ్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ 6 హామీలు ఏమైయ్యాయని సీఎంను ప్రశ్నించారు .స్థానిక సమస్యలపై సీఎం రేవంత్ రెడ్డికి అవగాహన లేదని అన్నారు .నల్లా ఫ్రీ, విద్యుత్ సరఫరా, ఫించన్లు, రేషన్ కార్డులు ఇంత వరకు ఇవ్వలేదని అన్నారు.అయోధ్య గుడి కడితే మీకు మతతత్వ పార్టీ బీజేపీ అవుతుందా అని ప్రశ్నించారు. పేదలకు ఉచితంగా గ్యాస్, జనరిక్ మెడిసిన్ కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఇస్తున్నాం అని గుర్తు చేశారు. మోడీజీకి ఓటు వేసి.. ఇక్కడ చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థిగా కొండా విశ్వేశ్వరరెడ్డిని ఆశీర్వదించాలని కోరారు.చేవెళ్ల పార్లమెంట్ అభివృద్ధి కోసం కేవీఆర్‌కు ఓటర్లు పట్టం కట్టాలని విజ్ఞప్తి చేశారు.

## అభివృద్ధి సంక్షేమం కోసం భారాసను గెలిపించండి

**రాజేంద్రనగర్, (జనం సాక్షి):** లోక్సభ ఎన్నికల్లో భాగంగా బుధవారం మణికొండలో మున్సిపాలిటీ పరిధిలో ఫ్లోర్ లీడర్ రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో అల్కాపూర్‌లో భారాస ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోసపూరిత వాగ్దానాలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం 100 రోజుల్లోనే 6 గ్యారంటీలను అమలు చేయక డీలా పడిందని,మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలు తిరిగి అమలు చేయాలని కోరుకుంటున్నారన్నారు. చేవెళ్ల పార్లమెంట్ భారాస అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్‌ని అధిక మెజార్టీతో గెలిపించాలని ఇంటింటికి కారు గుర్తుకే ఓటు వేయాలని భారాసా కరపత్రాలను అందించారు.ఈ కార్యక్రమంలో మణికొండ భారాస అధ్యక్షుడు బి. శ్రీరాములు, మణికొండ భారాస వర్కింగ్ ప్రెసిడెంట్ ధనరాజ్, కౌన్సిలర్లు కావ్య శ్రీ, శైలజ,మహిళా అధ్యక్షురాలు పి.రూప రెడ్డి, ఏర్పుల కుమార్,జయరాజ్, మహమ్మద్ బషీర్, పాల్గొన్నారు



# పదవ తరగతి ఫలితాలలో 10/10

## ప్రభుత్వ ఉపాధ్యాయుడి కూతురు అచ్చన సంశ్రీత

**ఇబ్రహీంపట్నం,మే 01(జనం సాక్షి)**

ఇటీవల విడుదలైన పదవ తరగతి ఫలితాలలో ఇబ్రహీంపట్నం మండలం రాయపోల్ గ్రామానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు అచ్చన వెంకటేష్ విమల ల కూతురు అచ్చన సంశ్రీత 10/10 జీపీఏ సాధించి అందరి చేత ప్రశంసలు అందుకుంటున్నది. సంశ్రీత ఇబ్రహీంపట్నం లో శ్రీ చైతన్య హై స్కూల్ లో చదువుతూ.. చిన్నప్పటి నుండి చదువు తో పాటు శాస్త్రీయ నృత్యం, కూచిపూడిలో మంచి ప్రతిభ కనబరుస్తూ మరియు కరాటే లో కూడ బ్రౌన్ బెల్ట్ సాధించి బ్లాక్ బెల్ట్ కి చేరువలో ఉంది. యుపిఎస్ కప్పపహాడ్‌లో హిందీ భాష పండితుడి గా మరియు పాఠశాల ప్రధానోపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్న అచ్చన వెంకటేష్ విమల తమ కుమార్తె ను చదువు తో పాటు ఆత్మ రక్షణకు అవసరం అయినా కరాటే లో మరియు కూచిపూడి నృత్యం లో శిక్షణ ఇప్పించి తమ ఆడ బిడ్డ భవిష్యత్ కు బంగారు బాటలు వేశారు.. సంశ్రీత మాట్లాడుతూ తాను భవిష్యత్ లో బాగా చదివి ఐఐటి లేదా ఐఏఎస్ సాధించి సమాజానికి , దేశానికి సేవలు అందించి తన తల్లిదండ్రులు గురువులకు మంచి పేరు తెస్తానని అన్నారు



# ఆరు గారెంటీలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరిన పలువురు

## చేవెళ్ల ఎంపీ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు

**శంషాబాద్, మే 1 (జనంసాక్షి )**
శంషాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి చిలకమర్రి మహేందర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఘన్సిమియా గూడా, మదనపల్లె, గచ్చి బాయ్ తండా,మదనపల్లి పాత తండ నుంచి బిఆర్ఎస్,బిజెపి పార్టీ నుంచి 200 మంది కార్యకర్తలు ఘన్సిమియా గూడా బిఆర్ఎస్ మాజీ ఉప సర్పంచ్ ఎండీ ఇమ్రాన్ , మాజీ విలేజ్ ప్రెసిడెంట్ కుమ్మరి దశరథ్, ఖాజు భాయ్, సమీర్,దేశ్య నాయక్ వార్డ్ మెంబర్లు మరియు సోము, రాజు విగ్నేష్, శ్రీనివాస్, శంకరయ్య, వినోద్, రవీందర్ సింగ్, తుక్య, బీజేపీ బిఆర్ఎస్ కార్యకర్తలు ఎంపీ రంజిత్ రెడ్డి నివాసంలో బుధవారం కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. సందర్భంగా ఎంపి రంజిత్ రెడ్డి మాట్లాడుతూ రానున్న రోజులలో చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీ అత్యధిక మెజార్టీతో గెలవాలన్నారు. బిజెపి బి ఆర్ ఎస్ పార్టీలు రెండు ఒకటేనన్నారు. అసత్య ప్రచారాలు చేస్తే సహించేది లేదు, రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను కచ్చితంగా



నెరవేరుస్తామని ,ఇచ్చిన ప్రతి హామీ పతి కుటుంబానికి ప్రతి గడపగడపకు చేర వేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ చెక్కల ఎల్లయ్య, కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి చిల్కమర్రి మహేందర్ ముదిరాజ్ , ఉపాధ్యక్షులు కోటేష్ గౌడ్, జీవన్ గౌడ్, యాటకారి సిద్దేశ్వర్,సర్పంచ్ చెక్కల చంద్రశేఖర్, హస్లీ రాములు నాయక్, ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర కార్యదర్శి జిల్లా ఆనంద్, ఉపసర్పంచ్ సురేష్ నాయక్, ఆంజనేయులు, నర్సింహా,రవి వార్డ్ మెబర్లు, రఘు, ఇంద్ర రెడ్డి, ఆంజనేయులు, నర్సింహా, సాధక్ వెంకటేష్,ఆనందం, రాజు శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# నంది వనపర్తిలో ఘనంగా మేడే ఉత్సవాలు



**ఇబ్రహీంపట్నం, మే 1(జనం సాక్షి)** : సమసమాజ నిర్మాణం పేదరిక నిర్మూలనతోనే సాధ్యమని మాజీ ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లు, బి ఎన్ ఆర్ ట్రస్ట్ చైర్మన్ చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. బుధవారం యాచారం మండల పరిదిలోని నందివనపర్తి గ్రామంలో మేడే ఉత్సవ కార్యక్రమాలను పురస్కరించుకొని కాంగ్రెస్ పార్టీ శాఖ అధ్యక్షులు శ్రీశైలం,యువజన నాయకులు కొంగరి లింగం ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ పారిశుధ్య కార్మికులకు, మేస్త్రి సంఘం యూనియన్ కార్మికులకు, ఆటో యూనియన్ కార్మికులకుశాలువాలు కప్పి మిఠాయి తినిపించి ఘనంగా సన్మానించారు.ఈ కార్యకమానికి ముఖ్యఅతిథులుగా మాజీ ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లు , బి ఎన్ రెడ్డి ట్రస్ట్ చైర్మన్ శేఖర్ రెడ్డి హాజరైనారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికుల వెట్టిచాకిరీ వవ్యస్థను నిర్ములించడానికి కార్మికలోకం కదలిరావాలని అన్నారు. సమసమాజ నిర్మాణం కావాలంటే విద్య వైద్యం అందరికీ సమానంగా అందాలని జీవన విధానంలో సంపాదించింది దాంట్లో పొదుపుగా వాడుకొని అత్యవసరాలకే వినియోగించి మెరుగైన జీవన విధానం నైపుణ్యంతో పనిచేసే వారికి ఎప్పటికీ సమాజంలో పనిలో విలువ ఉంటుందని పనిని నైపుణ్యంతో చేయాలని సూచన చేశారుఈ కార్యక్రమంలో కంబాలపల్లి మల్లరెడ్డి, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు నేర్రే శ్రీశైలం, మూడేడ్ల వెంకట్ రెడ్డి , కొంగల్ల జోగిరెడ్డి , మాజీ ఎంపీటీసీ యాదగిరి , మాజీ ఉపసర్పంచ్ నర్రె భాష , ముచర్ల యాదగిరి, పంది సుధాకర్, పెరుమళ్ళ రమేష్, బర్ల మల్లేష్, వెంకటరమణ, బాబర్, షాహిద్, ప్రశాంత్, జంగయ్య, కుమార్, శ్రీకాంత్, సామమధు,రాములు,సాయి, కుమార్, పాల్గొన్నారు.

# బ్రాహ్మణ సామాజిక వర్గం వారికి కాంగ్రెస్‌లో చైర్మన్, డైరెక్టర్ పదవులు ఇవ్వాలి

## రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి వక్కలంక శ్రీనివాసరావు

**మహేశ్వరం, మే1(జనం సాక్షి) :**
బ్రాహ్మణ సామాజిక వర్గానికి చెందిన వారు కాంగ్రెస్ పార్టీలో గత కొన్ని సంవత్సరాలుగా పనిచేస్తున్న వారికి చైర్మన్ డైరెక్టర్ పదవులు ఇచ్చి వారిని ప్రోత్సహించాలని రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి వక్కలంక శ్రీనివాసరావు అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబును మర్యాదపూర్వకంగా కలిసి ఆయనకు వినతి పత్రం సమర్పించారు. సుమారు 30,40 సంవత్సరాలుగా పార్టీ కోసం పనిచేస్తున్న వారిని గుర్తించి వారికి పార్టీలో సముచిత స్థానం కల్పించాలని కోరారు. పార్టీ కష్ట పరిస్థితుల్లో ఉన్న సమయంలో పార్టీకి అండగా నిలిచిన తమ సామాజిక వర్గం వారికి చైర్మన్లు డైరెక్టర్ల పదవులు ఇచ్చి ప్రాధాన్యత కలిగిన స్థానాలలో వారికే అవకాశం కల్పించాలని కోరారు. అందుకు మంత్రి శ్రీధర్ బాబు సానుకూలంగా స్పందించారు వారి సామాజిక వర్గానికి వారి సేవలు ఎక్కడ అవసరం



ఉంటాయో వాటిని వినియోగించుకుంటామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమములో చింతపల్లి మంగపతి రావు, వారణాసి వంశీ మాట్లాడుతూ గత 10 ఎడ్లనుంచి పార్టీని పట్టుకున్న నాయకులకు న్యాయం చేయాలి, పార్టీ ని నిలపెట్టినవారికి చేయూతనివ్వాలి అని అన్నారు.

# చామల కిరణ్ కుమార్ రెడ్డికి మద్దతుగా కాంగ్రెస్ శ్రేణుల ప్రచారం



ఇబ్రహీంపట్నం, మే 1(జనం సాక్షి)
మంచాల మండలం ఆరుట్ల గ్రామంలో భువనగిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి కి మద్దతుగా ఆరుట్ల గ్రామంలో గడపగడపకు వెళ్లి చెయ్యి గుర్తుకు ఓటు వేసి కిరణ్ కుమార్ రెడ్డిని ఎంపీగా గెలిపించాలని ప్రచారం నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈ సందర్భంగా రాష్ట్ర నాయకులు వేధిరే హనుమంత్ రెడ్డి మాజీ సర్పంచ్ సుంకరి పాండరీనాథ్ గౌడ్ తో కలిసి మాట్లాడుతూ ప్రచారంలో ప్రజల నుండి కాంగ్రెస్ పార్టీకి మంచి ఆదరణ వస్తుంది అని ఈ సందర్భంగా గుర్తు చేశారు కాంగ్రెస్ పార్టీకి ప్రజల్లో వస్తున్న ఆదరణ తట్టుకోలేక ప్రతిపక్ష పార్టీలు కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన అరు గ్యారంటీల సంక్షేమ పథకాల అమలుపై విష ప్రచారం చేస్తూ ప్రజలకు మాయ మాటలు చెప్పుతూ కాంగ్రెస్ పార్టీపై బురద చల్లే ప్రయత్నాలు చేస్తున్నారు తెలంగాణ రాష్ట్ర ప్రజలకు తెలుసు తెలంగాణ రాష్ట్రానికి బి ఆర్ఎస్ పార్టీ చేసింది ఏమిటి బీజేపీ పార్టీ చేసింది ఏమిటి అన్ని తెలిసే తెలంగాణ రాష్ట్రంలో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి రేవంత్ రెడ్డిని ముఖ్యమంత్రిగా నిలబెట్టారు కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానం ప్రకారం ఆరు గ్యారంటీల సంక్షేమ పథకాల అమలు చేసే విషయంలో ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడానికి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం సిద్ధంగా ఉంది అని గుర్తు చేశారు ఇప్పటికే సంక్షేమ పథకాలు అమలు విషయంలో క్యాబినెట్ ఆమోదం తెలిపిన విషయం ప్రతిపక్ష పార్టీలు తెలుసుకొని మాట్లాడాలని ఈ సందర్భంగా గుర్తు చేశారు ఎన్నికల కోడ్ వల్లనే సంక్షేమ పథకాలు అమలు విషయంలో ఆలస్యం అవుతుంది తప్ప మరొకటి లేదు ఎన్నికల కోడ్ ముగియగానే ఆరు గ్యారంటీల పథకాలు అర్హులైన ప్రతి పేదవాడికి అందించడానికి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం సిద్ధంగా ఉంది అని అన్నారు జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో భువనగిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి గుర్తు చేయి గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఈ సందర్భంగా నాయకులు ప్రజలకు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు మాధగోని జంగయ్య గౌడ్, మాజీ సర్పంచ్ ఆనంగల్ల యాదయ్య,నాయకులు మారగోని మాసయ్య గౌడ్,గడ్డం సత్తయ్య గౌడ్ వస్పరి కుమార్, తదితరులు పాల్గొన్నారు

# మానవాళికి హక్కులను అందించిన మేడే

### ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు పానుగంటి పర్వతాలు



**శంషాబాద్, మే 1 (జనంసాక్షి) :** శంషాబాద్ మండల కేంద్రంలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో మండల అధ్యక్షుడు అన్నపు ప్రభు ఆధ్వర్యం లో బుధవారం మేడే కార్యక్రమం లో ముఖ్యఅతిథిగా ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు పర్వతాలు హాజరయ్యా, ఏఐటీయూసీ జెండాను ఆవిష్కరించి కార్మికులకు మే డే శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మాట్లాడుతూమేడే స్ఫూర్తితో ప్రపంచంలో ఎన్నో దేశాలలో కార్మిక పోరాటాలు విజయవంతం అయ్యాయి సోషలిస్టు దేశాలు ఆవిర్భవించాయని తెలిపారు. శ్రమ జీవి లేకపోతే సమాజం లేదని శ్రమ అనేది లేకపోతే ఉత్పత్తి లేదు ఉత్పత్తి లేకపోతే ప్రపంచమే లేదు అని అలాంటి ఉన్నతమైన పని చేస్తున్న శ్రమజీవిని గౌరవించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపైన ఉందన్నారు.

శ్రమ దోపిడీ లేని రాజ్యాన్ని నిర్మించాలని కలలగంటున్న ఏఐటియుసి ప్రయాణం జరుగుతుందని కార్మిక వర్గం చైతన్యంతో పెట్టుబడిదారు సమాజాన్ని అర్థం చేసుకొని కార్మిక పోరాటాలు నిర్వహించాలని ఆయన తెలిపారు.దోపిడి రాజ్యం ఉత్పత్తిని సృష్టిస్తున్న శ్రమజీవులను పట్టించుకోకుండా ఉత్పత్తి మీద పెత్తనం చేస్తున్న దోపిడి వర్గాలకు కొమ్ముకాస్తున్న ప్రభుత్వాలు ఉన్నంతకాలం శ్రమజీవులకు న్యాయం జరగదన్నారు. శ్రమజీవుల రాజ్యం ఏర్పడే వరకు కార్మికుడు నిరంతరం పోరాటాల వైపు ఉండాలని ఆయన తెలిపారు. ఆ పోరాటాలకు మేడే ఒక వేదిక అవ్వాలని ఆకాంక్షించారు. భవిష్యత్తు పోరాటాలకు కార్యాచరణ రూపొందించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి నర్సగిరి, సిపిఐ జిల్లా సమితి సభ్యుడు యాదగిరి, ఏఐటీయూసీ మండల అధ్యక్షుడు అన్నపూ ప్రభు, ఏఐటియుసి కార్యదర్శి రాజు కుమార్, భవన నిర్మాణ కార్మికులు హమాలీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# శామీర్ పేట్ మండలంలో మేడే వేడుకలు



**శామీర్ పేట్ (జనం సాక్షి ):** మేడే పురస్కరించుకొని మండలంలో కార్మికులు జెండా ఎగురవేశారు. శామీర్ పేట్ గ్రామ పంచాయతీ వద్ద పంచాయతీ కార్మికుల మండల అధ్యక్షులు శ్రీకాంత్, అలియా బాద్ లో సీఐటీయూ ఆధ్వర్యంలో మండల కార్యదర్శి కిష్టప్ప జెండా ఎగురా వేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎల్లప్ప, స్వామి, బాల నర్సిహ్మ,లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# డబుల్ ఇంజన్ కాంగ్రెస్ ఖాయం : అఫ్జల్ ఖాన్



**శామీర్ పేట్ (జనం సాక్షి ):** శామీర్ పేట్ లో దిన దినం కాంగ్రెస్ ఇంటింటి ప్రచారం మంచి ఊపందు కొంటుందని మాజీ సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి, సీనియర్ ఉద్యమ కారులు కాంగ్రెస్ నాయకులు మహ్మద్ అఫ్జల్ ఖాన్ అన్నారు. మహ్మద్ అఫ్జల్ ఖాన్ మీడియా తో మాట్లాడుతు.. రాష్ట్రంతో పాటు కేంద్రంలో కూడా కాంగ్రెస్ కు ప్రజల అనూహ్య మద్దతు లభిస్తోందని ఇదే తంతు కొనసాగితే కాంగ్రెస్ డబుల్ ఇంజన్ ప్రభుత్వం ఏర్పాటు అవుతుందని అన్నారు. మంగళవారం ఇంటింటి ప్రచారంలో కాంగ్రెస్ ముఖ్య నాయకులు మండల అధ్యక్షులు వైయస్ శంకర్ గౌడ్, మేకల మహేందర్ యాదవ్,మాజీ సర్పంచ్ బత్తుల కిషోర్ యాదవ్, ఎంపిటిసి దపు సాయి బాబా,విలాసాగరం అశోక్, జ్యోతి, గ్రామ అద్యక్షులు ఎమ్ ఆంజనేయులు తో కలిసి అఫ్జల్ ఖాన్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా అఫ్జల్ ఖాన్ తో పాటు నాయకులు మాట్లాడుతు.. మల్కాజ్ గిరి ఎంపి అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి కి ప్రజల అనూహ్య మద్దతు లభిస్తోందని తెలిపారు. త్వరలో సునీత మహేందర్ రెడ్డి తో పెద్ద ఎత్తున కార్యక్రమం కూడా నిర్వహించటం జరుగుతుందని నాయకులు మాట్లాడుతు అన్నారు. ఇంటింటి ప్రచారం లో వీరి తో పాటు నాయకులు అరుణ్ కుమార్,సేవాదళ్ జిల్లా అధ్యక్షులు మహ్మద్ షఫీయోద్దీన్,సోని, కుమ్మరి వెంకటేష్,వంగ నర్సింహ రెడ్డి, బాల్ రాం,మేడి సురేష్,వలపు ఎల్లం,సోగాడ బాల్ రాజ్ , రవిందర్, నాగరాజునందు, నిరుడు మహేందర్,యాదగిరి, మధు, రాజు, తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా నిర్వహించిన మే డే కార్మికుల దినోత్సవం

**దౌల్తాబాద్ మే,01(జనం సాక్షి):** మే డే కార్మికుల దినోత్సవం సందర్భంగా దౌల్తాబాద్ మండలం లోని అంబేద్కర్ చౌరస్తాలో జెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ కార్మికుల సంఘమ్ మండల అధ్యక్షులు కుర్మనీ సాయిలు సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు బుస్సా చంద్రయ్య మాట్లాడుతూ గ్రామ పంచాయితీ కార్మికులకు కనీసం వేతనం 19000 రూపాయలు ఇవ్వాలని అలాగే మల్టి పర్పస్ విధానన్ని రద్దు చేసి ఎవరి పనులు వాళ్లకు క్యాటగిరి లెక్క ఇవ్వాలని అన్నారు. అలాగే కారోబార్ బిల్ కలెక్టర్ స్పెషల్ స్టేటస్ ఇవ్వాలని ప్రభుత్వ ఉద్యోగులగా గుర్తించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్మికుల సంఘమ్ మండల అధ్యక్షులు కుర్మనీ సాయిలు, సైదాస్ మల్లాప్ప, రాములు సాయమ్మ, శంకర్, ఇతర కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# వరల్డ్ తైక్వాండో ఫెడరేషన్ కొరియా సర్టిఫికెట్‌ను పొందడం అభినందనీయం

### చేవేళ్ల పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి



**తాండూరు మే 1(జనంసాక్షి) :** వరల్డ్ తైక్వాండో ఫెడరేషన్ కొరియా సర్టిఫికెట్ ను పొందడం అభినందనీయమని చేవేళ్లపార్లమెంట్ ఎంపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం తాండూరు పట్టణంలోని ఎంపిటి హాల్ లో నిర్వహించిన వీరశైవ ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఇందులో భాగంగా నే వరల్డ్ తైక్వాండో ఫెడరేషన్ సర్టిఫికెట్ ని తాండూర్ కు చెందిన క్రీడాకారిని వర్షిని చేవేళ్లపార్లమెంట్ ఎంపీ అభ్యర్థి కొండవిశ్వేశ్వర్ రెడ్డి చేతుల మీదుగాఅందుకున్నారు.గత మూడుసంవత్సరాల నుంచి తైక్వాండో మాస్టర్ మనోహర్ వద్ద మెరు గైన శిక్షణ పొందింది. వరల్డ్ తైక్వాండో ఫెడరేషన్ కొరియా సర్టిఫికెట్ ని పొందిందారు. అంతకు ముందు చేవేళ్లపార్లమెంట్ ఎంపీ అభ్యర్థి కొండ విశ్వేశ్వర్ రెడ్డి తైక్వాండో క్రీడాకారిని వర్షినిని మాస్టర్లు మనోహర్, కుశాల్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా చేవేళ్లపార్లమెంట్ ఎంపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ మాస్టర్ మనోహర్ ఆధ్వర్యంలో మెరుగైన శిక్షణ పొంది, వరల్డ్ తైక్వాండో ఫెడరేషన్ కొరియా సర్టిఫికెట్ ని పొందడం అభినందనీయమన్నారు. భవిష్యత్తులో కూడాఅన్ని రంగాలలో రాణించి తాండూర్కి, తమ తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యూ. రమేష్ కుమార్, కౌన్సిలర్ సాహు శ్రీలత, లలిత,శివకుమార్, శెట్టి బస్వరాజ్, సమాజం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# గౌతమ్ నగర్‌లో మేడే వేడుకలు

మల్కాజిగిరి,మే1(జనంసాక్షి) : అంతర్జాతీయ మేడేను పురస్కరించుకొని గౌతమ్‌నగర్ డివిజన్ పరిధిలోని మల్లికార్జున నగర్,ఇందిరా నెహ్రూ నగర్ తదితర ప్రాంతాలలో జరిగిన మేడే వేడుకలలో డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ ముఖ్య అతిథిగా హాజరై జెండాను ఎగురవేశారు.అనంతరం ఇందిరా నెహ్రూ నగర్‌లో సన్నిహిత పెయింటర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన అన్న ప్రసాద కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలను పరిష్కరించే జిఆర్ఆర్‌ని గెలిపించండి : సీతా రెడ్డి



**శంషాబాద్, మే 1 (జనంసాక్షి) :** శంషాబాద్ కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షులు కౌన్సిలర్ సంజయ్ యాదవ్ ఆధ్వర్యంలో బుధవారం శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని 16వ వార్డ్ కొత్వాల్ గూడలో చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి రంజిత్ రెడ్డి భార్య సీతా రెడ్డి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. సీతా రెడ్డి మాట్లాడుతూ ప్రజల్లో కాంగ్రెస్ ప్రభుత్వం పై నమ్మకం ఉందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరు గ్యారెంటీ అమలుపై ప్రత్యేక శ్రద్ధ వహించారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 500 కి గ్యాస్ సిలిండర్ , 200 యూనిట్లు ఉచిత విద్యుత్ వినియోగం, పది లక్షల రూపాయలతో రాజీవ్ ఆరోగ్యశ్రీ, ఇలాంటి ఎన్నో సంక్షేమ పథకాలను ప్రభుత్వం ప్రజలకు అందిస్తుంది అన్నారు. రంజిత్ రెడ్డి చేవెళ్ల ప్రజానీకానికి నిత్యం అందుబాటులో ఉండే వ్యక్తి అన్నారు. ఇలాంటి వ్యక్తికి మరో అవకాశం ఇవ్వాలని ప్రజలను కోరారు. కొత్వాల్ గూడ రెవెన్యూ సమస్యను పార్లమెంట్లో ప్రస్తావించిన ఏకైక వ్యక్తి రంజిత్ రెడ్డి అన్నారు. మీ సమస్యలను పరిష్కరించే వ్యక్తిగా రంజిత్ రెడ్డికి పార్లమెంట్ అభ్యర్థికి ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇంచార్జ్ కస్తూరి నరేందర్, తెలంగాణ పాడి పరిశ్రమ చైర్మన్ జ్ఞానేశ్వర్ ముదిరాజ్, రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు జల్పల్లి నరేందర్, కొత్వాల్ గూడ మాజీ సర్పంచ్ ప్రసన్నా లింగం యాదవ్, 16వ వార్డు అధ్యక్షులు నీరటి నరసింహ, ప్రవీణ్ యాదవ్, నర్సింగరావు, గొంతు ప్రవీణ్ కుమార్, అంజయ్య, మైలారం సులోచన, పరమేష్, మహమ్మద్ ఘనీ, బొబ్బిలి శేఖర్, శ్రీధర్ యాదవ్, అక్రమ ఖాన్, రాజశేఖర్, ఉమా మహేష్, జయమ్మ ,సరిత, గణేష్, నవీన్, సిద్ధూ, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలకు కట్టుబడి ఉంది

- ఎంపి అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డిని గెలిపించాలి
- మాజీ ఎంపిపి రాచర్ల వెంకటేశ్వర్లు, బిలకంటి శేఖర్ రెడ్డి
- నందివనవర్తి గ్రామంలో ఇంటింటి ప్రచారం



**ఇబ్రహీంపట్నం,మే 1(జనం సాక్షి) :** భువనగిరి పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ ఎంపి అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డికి అత్యదిక ఓట్లు వేసి గెలిపించాలని యాచారం మాజీ ఎంపిపి రాచర్ల వేంకటేశ్వర్లు, బి.యన్.రెడ్డి ట్రస్ట్ చైర్మేన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బిలకంటి చంద్రశేఖర్రెడ్డి అన్నారు. బుదవారం మండల పరిధిలోని నందివనపర్తి గ్రామంలో చామల కిరణ్ కుమార్ రెడ్డిని గెలిపించాలని కొరుతూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి కట్టుబడి వనిచేస్తుందని అన్నారు. గత ఎన్నికల్లో ఇచ్చిన హచ్చిలను కాంగ్రేస్ ప్రభుత్వం అమలు చేస్తుందని అన్నారు. ఆరు గ్యారంటీలకు కట్టుబడి ఉందని అన్నారు. మహిళలలకు అర్టిసి బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించిందని అన్నారు. అగస్టులో రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తామని, అన్నారు. బిఅర్ఎస్ పార్టీ తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిందని అన్నారు. నమ్మి ఓటు వేస్తే నష్టపోతారని అన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి కిరణ్ కుమార్ రెడ్డి అందరి వాడు అయనను గెలిపించాలని వారు కోరారు. ఈకార్యక్రమంలో నాయకులు కంబాల వల్లి మల్లారెడ్డి, జోగి రెడ్డి మూడేళ్ల వెంకటరెడ్డి నర్రే భాష, గ్రామ శాఖ అధ్యక్షులు నర్రే శ్రీశైలం,మాజి ఎంపిటిసి కొంగలి యాదగిరి , వంది సుధాకర్, తదితరులు పాల్గొన్నారు

## తూంకుంట మున్సిపల్ కాంగ్రెస్ నాయకుల ఇంటింటి ప్రచారం



**శామీర్ పేట్ (జనంసాక్షి ):** ఉమ్మడి రంగా రెడ్డి జిల్లా ఆడ పడుచు మల్కాజ్ గిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి గెలుపే లక్ష్యంగా తూంకుంట మున్సిపల్ పరిధిలోని యేలిగల గూడ 14వ వార్డులో తూంకుంట మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఇంటింటికి ప్రచారం నిర్వహించి రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలు 5 హామీలను అమలు చేసి ప్రజలకు అందించి,ప్రజా పాలన నడిపిస్తున్నారని,అదే విధంగా మిగతా హామీలను కూడా దశల వారీగా అమలు చేస్తారని,ఎంపీ అభ్యర్థి పట్నం సునితా మహేందర్ రెడ్డి ఇక్కడ ప్రజల సమస్యల పరష్కారానికి కృషి చేస్తారని ప్రజలకు వివరిస్తూ, మల్కాజిగిరి కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి పట్నం సునితా మహేందర్ రెడ్డికి హస్తం గుర్తుకు ఓట్లు వేసి గెలిపించాలని ఓటర్లను కోరారు ఈ కార్యక్రమంలో తూంకుంట మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జైపాల్ రెడ్డి, మున్సిపల్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మురళి గౌడ్, మున్సిపల్ కాంగ్రెస్ కార్యదర్శి మురళి గౌడ్,మున్సిపల్ కాంగ్రెస్ కిసాన్ సెల్ అధ్యక్షులు ధర్మారెడ్డి,మున్సిపల్ కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు హరిగోపాల్, జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శేశాంత్,మున్సిపల్ కాంగ్రెస్ ఓబీసీ సెల్ ప్రధాన కార్యదర్శి దర్శన్ గౌడ్,మున్సిపల్కాంగ్రెస్ నాయకులు ప్రదీప్ కుమార్, సత్య నారాయణ,మున్సిపల్ యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ మధు రెడ్డి, యూత్ కాంగ్రెస్ నాయకులు శ్రీకాంత్ రెడ్డి,వెంకటేష్,బాను,సాయిరాం,కిట్టు,యన్ యస్యుఐ నాయకులు భరత్ రెడ్డి, పాల్గొన్నారు.

## కౌలే జగన్నాథం దంపతులకు శుభాకాంక్షలు తెలిపిన : సంఘు ప్రతినిధులు



**ఎల్బీనగర్, మే1(జనం సాక్షి)** అఖిల భారత విశ్వకర్మ మహాసభ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కౌలే జగన్నాథం దంపతుల 39వ వివాహ వార్షికోత్సవం బి.ఎన్.రెడ్డి నగర్, సాగర్ కాంప్లెక్స్లో రాష్ట్ర కార్యాలయం లో అభిమానులు కుటుంబ సభ్యుల మధ్య ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా విశ్వకర్మ సంఘ ప్రతినిధులు పులిగిల్ల శ్రీనివాసచారి, తల్లోజు చెన్నై ఆచారి తదితరులు హాజరై కేక్ కట్ చేసి జగన్నాథం దంపతులకు వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. సందర్భంగా వారు మాట్లాడుతూ భగవంతుని ఆశీర్వాదంతో ఆయనకు ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలు ఇచ్చి రానున్న రోజుల్లో మరిన్ని వేడుకలు జరుపుకొని సమాజ సేవ చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత విశ్వకర్మ మహాసభ తెలంగాణ రాష్ట్ర ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## శ్రమకు తగ్గ వేతనం ఇవ్వాలి

### దూడల సాంబమూర్తి గౌడ్

**కాప్రా, మే 1 (జనంసాక్షి)** ప్రపంచ కార్మికుల దినోత్సవం, మే డే ని పురస్కరించుకొని బుధవారం డాక్టర్ ఏ ఎస్ రావు నగర్ డివిజన్ పరిధిలోని గుడ్ లక్ హోటల్ వద్ద ఏర్పాటుచేసిన కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి దూడల సంభమూర్తి గౌడ్ అతిథిగా హాజరై జిహెచ్ఎంసి పారిశుద్ధ కార్మికులను శాలువతో సత్కరించారు. అదేవిధంగా టిఎస్ఆర్టిసి బస్సు కార్మికులను సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మే డే శుభాకాంక్షలు తెలియజేశారు. కార్మికులకు శ్రమకు తగ్గ వేతనం ఇవ్వాలని అన్నారు.

## మల్కాజిగిరి ప్రభుత్వ కళాశాల విద్యార్థుల ప్రతిభ



**మల్కాజిగిరి,మే1(జనంసాక్షి) :** నాంపల్లిలోని కమిషనర్ ఆఫ్ కాలేజీ ఎడ్యుకేషన్లో జరిగిన జిజ్ఞాస ప్రతిభ పోటీల లో మల్కాజిగిరి ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.16 విభాగాల్లో పోటీలు నిర్వహించగా వాటిలో రెండు ప్రథమ స్థానము, ఒకటి ద్వితీయ స్థానంలో విజయం సాధించారు.బుధవారం రాజ్ భవన్ లోని సంస్కృతి ఆడిటోరియంలో విద్యాశాఖ కార్యదర్శి బురా వెంకటేశం ముఖ్య అతిథిగా హాజరై గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు అవార్డులను ప్రధానం చేశారు.జువాలజీ ఉపాధ్యాయులు గుణాకర్ మార్గదర్శనలో ప్రథమ స్థానం పొందగా అరుణ మాధవి సూచనలతో కంప్యూటర్ సైన్స్లో ప్రథమ స్థానం నిలిచారు. డాక్టర్ స్వప్న తెలుగు ఉపాధ్యాయురాలు సలహాలతో ద్వితీయ స్థానం పొందారు.గెలుపొందిన ప్రతి ఒక్క విద్యార్థికి 5000 చొప్పున మార్గదర్శనమిచ్చిన టువంటి అధ్యాపకులకు 5000 చొప్పున నగదు ప్రోత్సాహంతో పాటు సర్టిఫికెట్స్ అందజేసి విద్యార్థులను మరియు అధ్యాపకులను అభినందించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ శైలజ, జిజ్ఞాస కోఆర్డినేటర్ డాక్టర్ జగన్, ఇంగ్లీష్ అధ్యాపకులు డాక్టర్ బ్రిజేష్ పాల్గొన్నారు

## రాజా వైన్స్ వద్ద నీళ్లు బాటిళ్లు, తినుబండారాలు అధిక ధరలకు విక్రయాలు



**కాప్రా, మే 1 (జనంసాక్షి) :** కాప్రా సర్కిల్, శ్రీరాంనగర్ కాలనీలోని రాజా వైన్స్ ప్రాంగణంలో నీళ్లు బాటిళ్లు, గ్లాసులు, తినుబండారాలు అధిక ధరలకు అమ్ముతున్నారు. లీటర్ వాటర్ బాటిల్ పై అదనంగా ఐదు రూపాయలు వసూళ్లు చేస్తున్న పట్టించుకునే నాధుడే కరవయ్యారు. ఇటు ఎక్సైజ్, అటు జిహెచ్ఎంసి అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ లాభం లేకుండా పోయిందని ఆర్టిఐ కార్యకర్త గగన్ కుమార్ వాపోయారు. ఇక్కడ తాత్కాలికంగా ఏర్పాటు చేసిన రేకుల షెడ్డులో వ్యాపారం చేస్తున్న వ్యక్తిని అదనంగా డబ్బులు ఎందుకు వసూలు చేస్తున్నామని ప్రశ్నిస్తే వైన్స్ వారికి నెలకు రూ. 16 వేలు ఇవ్వాల్సి వస్తుందని చెప్పారని వివరించారు. ఎంఆర్ పి ధరల కంటే అధికంగా అమ్ముతూ సామాన్యులను దోచుకుంటున్న వారిపై చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

## ఈటెల రాజేందర్ విజయం ఖాయం

### చర్లపల్లి డివిజన్ బిజెపి అధ్యక్షుడు నాదం



**చర్లపల్లి :** పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా మల్కాజిగిరి పార్లమెంటు నియోజకవర్గం పరిధిలోని చర్లపల్లి డివిజన్ ఆధ్వర్యంలో బిజెపి డివిజన్ అధ్యక్షుడు నాదం ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. గత పది సంవత్సరాల కాలంలో కేంద్రంలోని ప్రభుత్వం తీసుకువచ్చిన ప్రజా సంక్షేమ పథకాలను వివరించారు. ఈ సందర్భంగా ఓటర్ల నుండి సానుకూల స్పందన లభిస్తుందన్నారు. పార్లమెంటు ఎన్నికలలో మోడీకి ఓటు వేస్తామని ఓటర్లు స్వయంగా చెబుతున్నారని తెలియజేశారు, అదేవిధంగా మేడ్చల్ లోక్ సభ నియోజకవర్గంలో ఈటెల రాజేందర్ విజయం ఖాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కొమ్ము నర్సింగ్, ఇజాజ్, విద్యాసాగర్ రాజేష్ వంశరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# జమ్మిగడ్డలో కాంగ్రెస్ విస్తృత ప్రచారం

- కాంగ్రెస్ అభ్యర్థి సునీత మహేందర్రెడ్డికే ఓటు వేయండి
- ఉప్పల్ నియోజకవర్గం ఇంఛార్జి మందముల పరమేశ్వర్రెడ్డి



**కాప్రా, మే 1 (జనంసాక్షి) :** మల్కాజిగిరి పార్లమెంటు కాంగ్రెస్ అభ్యర్థి పట్నం సునీత మహేందర్రెడ్డికే ఓటు వేయాలని ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి మందుముల పరమేశ్వర్రెడ్డి ఓటర్లను అభ్యర్థించారు. సునీత మహేందర్రెడ్డి గెలుపుతోనే దేశానికి మలుపు సాధ్యమన్నారు. దేశానికి రాహుల్ గాంధీ ప్రధాని కావాలంటే మల్కాజిగిరి పార్లమెంట్ నుంచి సునీత మహేందర్రెడ్డిని గెలిపించాల్సిన అవసరం ఉందన్నారు. ఏ ఎస్ రావు నగర్ డివిజన్ జమ్మిగడ్డ, బి జె ఆర్ కాలనీ లో సునీత మహేందర్రెడ్డి గెలుపు కోసం ఏ ఎస్ రావు డివిజన కాంగ్రెస్ నాయకులు పాద యాత్ర చేపట్టారు. ఇంటింటికి తిరుగుతూ.. సునీత మహేందర్రెడ్డి హస్తం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. పదేళ్ల బీజేపీ పాలనలో దేశంలో అభివృద్ధి మాటే లేకుండా పోయిందన్నారు. సంక్షేమ పథకాలు కనుమరుగయ్యాయన్నారు. కార్పొరేట్ శక్తుల కోసమే బీజేపీ ప్రభుత్వం పని చేస్తుందన్నారు. పేద, మధ్య తరగతి ప్రజల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించారని ఆరోపించారు. కార్యక్రమంలో ఏ.ఎస్ .రావు డివిజన్ అధ్యక్షులు ప్రసాద్, మాజీ కార్పొరేటర్ పావని రెడ్డి, రాఘవ రెడ్డి, అంజి రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, అజీద్, భూపాల్ రెడ్డి, లింగం, నర్సింహా, అల్లూరయ్య, భవాని, శివ, బాషా, సృజన, సుబ్బయ, సునీత, అనిల్, ఉష, రవి, అంబికా, భాగ్య, ప్రభావతి, మాధవి, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మేడే వేడుకలు



**మల్కాజిగిరి,మే1(జనంసాక్షి) :** అఖిల భారత అసంఘటిత కార్మికుల ఆటో యూనియన్ ఆధ్వర్యంలో సఫిల్ గూడ ఆటో స్టాండ్ దగ్గర మేడే వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ మల్కాజిగిరి పార్లమెంట్ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి, పార్లమెంట్ ఇన్చార్జి మైనంపల్లి హనుమంతరావు హాజరై జెండా ఆవిష్కరణ చేసి పోస్టర్ ను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో సంపత్ రెడ్డి,తపెట్ల యాదగిరి, కనకయ్య ,శ్రీకాంత్, బాబు, సీఎన్ జి బాబు, మల్లేష్, నాయకులు సతిష్ కుమార్,వెంకటేష్ యాదవ్,బి కే శ్రీనివాస్,వినోద్ యాదవ్, సంతోష్ రాందాస్, ఫరీద్, కన్నెమల నాగరాజు, పివి సత్యనారాయణ, సిరిగిరి రాజు పాల్గొన్నారు.

## చర్లపల్లి పారిశ్రామిక వాడలో మేడే వేడుకలు..

**కాప్రా, మే 1 (జనంసాక్షి)** చర్లపల్లి పారిశ్రామిక వాడలోని ఫేస్ 2లో హెచ్ పి గ్యాస్, ఇండియన్ గ్యాస్, భారత్ గ్యాస్ కంపెనీ కార్మికులు, చర్లపల్లి చౌరస్తాలో మున్సిపల్ కార్మికుల ఆధ్వర్యంలో మేడే సందర్భంగా ఏర్పాటు చేసిన ఎర్ర జెండాలను సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి ఎస్ బోస్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డి కృష్ణ, కె సురేష్, కె నగేష్, శ్రీను, కనకస్వామి, కె రాము, ఎల్ నవీన్, టి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# మే 6న తాండూర్‌లో కాంగ్రెస్ జన జాతర భారీ బహిరంగ సభ

- ఏఐసిసి కార్యదర్శి ప్రియాంక గాంధీ, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాక.
- లక్ష మందితో సభను నిర్వహిస్తాం : ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి



**తాండూరు మే 1(జనంసాక్షి) :**
పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా చేవేళ్లపార్లమేంట్ ఎంపీ రంజిత్ రెడ్డి కి మద్దతుగా మే 6వ తేదీన జన జాతర భారీ బహిరంగ సభను నిర్వహిస్తున్నట్లు ఈ సభకు జాతీయ ఏఐసిసి కార్యదర్శి ప్రియాంక గాంధీ, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరవుతున్నట్లు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం తాండూరు పట్టణంలోని విలేమున్ పాఠశాల మైదానాన్ని కాంగ్రెస్ నాయకులతో కలిసి ఎమ్మెల్యే సందర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా చేవెళ్ల పార్లమెంట్ సెగ్మెంట్ లోని తాండూర్ సెగ్మెంట్ నుంచి ప్రచారాన్ని ఏఐసిసి కార్యదర్శి ప్రియాంక గాంధీ, రేవంత్ రెడ్డి వస్తున్నట్లుగా తెలిపారు. ఈనెల 6వ తేదీన జన జాతర భారీ బహిరంగ సభను తాండూరు పట్టణంలో ని విలేమున్ గ్రౌండ్లో మధ్యాహ్నం 3 గంటలకు ఏర్పాటు చేస్తున్నట్లుగా తెలిపారు. ఈ సభకు ఏఐసీసీ జాతీయ కార్యదర్శి ప్రియాంక గాంధీ, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మరియు ఇతర రాష్ట్ర నాయకులు హాజరవుతున్నట్లుగా తెలిపారు. ఇందుకోసం స్థలంను పరిశీలించడం జరిగిందని తెలిపారు. భారీ బహిరంగ సభకు సుమారు లక్ష మందితో ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. తాండూరు నియోజకవర్గంలోని నాలుగు మండలాల నుంచి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు భారీ ఎత్తున తరలిరావాలని విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం నాలుగు నెలల లోనే ఇచ్చిన హామీలను అమలు పరచడంతో ప్రజల నుంచి విశేష ఆదరణ వస్తుందని అన్నారు. ఇందులో భాగంగానే తెలంగాణ రాష్ట్రంలో 14 స్థానాలలో ఎంపీ సీట్లను కాంగ్రెస్ కైవాసం చేసుకుంటున్నట్లుగా ధీమా వ్యక్తం చేశారు. అభివృద్ధి కాంగ్రెస్ తోనే సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తాండూరు ఎన్నికల ఇంచార్జ్ కొనగాల మహేష్, నాయకులు ధారాసింగ్, డాక్టర్ సంపత్, మురళీకృష్ణ గౌడ్, నరసింహులు,హబీబ్ లాల పాల్గొన్నారు.

### కార్మికుల హక్కుల పరిరక్షణకు ప్రభుత్వాలు

# బాధ్యతాయుతంగా పనిచేయాలి : సిపిఎం నేత చల్లా శోభన్



**శేరిలింగంపల్లి, మే 01 (జనం సాక్షి ) :**
కార్మికులు, శ్రామికులు లేని సమాజ మనుగడ అసాధ్యమని, సంపద సృష్టికర్తలైన శ్రమజీవుల హక్కుల పరిరక్షణను ప్రభుత్వాలు చిత్తశుద్ధితో కొనసాగించాల్సిన అవసరం ఉందని సిపిఎం నేత, శేరిలింగంపల్లి జోనల్ కార్యదర్శిచల్లా శోభన్ పేర్కొన్నారు. ఈ మేరకు బుధవారం మే డే(ప్రపంచ కార్మిక దినోత్సవం)ను పురస్కరించుకొని శేరిలింగంపల్లి పరిధిలోని పలు ప్రభుత్వ కార్యాలయాలు, ట్రేడ్ యూనియన్ ఆఫీసుల ఆవరణలో సిపిఎం నాయకులు ఏర్పాటుచేసిన మే డే వేడుకలకు సిపిఎం జోనల్ కమిటీ సభ్యులు మాణిక్యంతో కలిసి ఆయన ముఖ్య అతిథిగా హాజరై జెండాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కార్మికులకు సమాన పనికి సమాన వేతనం, తప్పనిసరిగా పని వేళలను ఎనిమిది గంటల వరకే నిర్వహించేలా ప్రభుత్వాలు, లేబర్ కమిషనర్ కార్యాలయాలు ప్రత్యేక చొరవ చూపాలన్నారు. కార్మికులకు ఉద్యోగ భద్రత తద్వారా జీవిత భద్రత లేకపోవడం వల్ల మధ్యలోనే వారి జీవితాలు అర్ధాంతరంగా ముగిసిపోతూ వారి కుటుంబాలు రోడ్డు మీదికి వస్తున్నాయని, ఓవైపు దేశం అభివృద్ధి గురించి గొప్పగా చెప్పుకునే జాతీయ నాయకులు అంతర్లీనంగా జరుగుతున్న దాష్టీకాన్ని గమనించాలని డిమాండ్ చేశారు. ఉద్యోగులు, కార్మికులు తరతరాలుగా పోరాడి సాధించుకున్న హక్కులను నేడు బూర్జువా సిద్ధాంతాలు తుంగలో తొక్కి పెట్టుబడిదారీ వ్యవస్థను పెంచి పోషిస్తున్నాయని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్మికుల భద్రత, సంక్షేమం, ఉద్యోగ పరిరక్షణకు భారత కమ్యూనిస్టు పార్టీ( మార్క్సిస్ట్ ) ఎప్పుడూ గొడగై నిలబడుతుందని, శేరిలింగంపల్లి పరిధిలో ఏ కార్మికుడికి ఇబ్బంది కలిగినా తనను స్వచ్ఛందంగా సంప్రదిస్తే వారికి న్యాయం జరిగేంత వరకు కార్మిక పోరాటాన్ని కొనసాగిస్తానని ఈ సందర్భంగా భరోసాని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు జగదీష్, ఆనంద్, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా శ్రీ కామరతి బీరప్ప మహంకాళి జాతర ఉత్సవాలు



మోమిన్ పేట మే 1 (జనం సాక్షి)
వికారాబాద్ జిల్లాలోని వెల్చాల్ గ్రామంలో శ్రీ కామరాతి బీరప్ప మహంకాళి జాతర ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు శుక్రవారం మహిళలు మంద పోచమ్మ శనివారం గోనమ్మ పోచమ్మ బోనాలు దేవుని ఊరేగింపు కార్యక్రమం నిర్వహించారు ఆదివారం బీరప్ప బోనాలు అన్నదాన కార్యక్రమం సోమవారం శ్రీ కామరాజు బీరప్ప కళ్యాణం అన్నదాన కార్యక్రమం మంగళవారం నాగవెల్లి కథ నాగవల్లి బోనాలు ఒగ్గు కథ బుధవారం కడపలు కడుగుద్రా తో జాతర ఉత్సవాలు ముగిసాయి వెల్చాల్ గ్రామ పెద్దలు గొల్ల కురుమ సంఘం నాయకులు గ్రామస్తులు సమన్వయంతో జాతర ఉత్సవాలు నిర్వహించారు దూర ప్రాంతాల నుంచి వచ్చినా అతిథులకు శాలువులతో సన్మానించారు ఈ కార్యక్రమం గొల్ల కురుమల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు

# సికింద్రాబాద్‌లో బంపర్ మెజార్టీ



నాయకులు, కార్యకర్తలు సైనికులుగా పనిచేయాలని సూచించారు. ప్రచారంలో యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి ఎం. అరవింద్‌కుమార్ యాదవ్, మాజీ కార్పొరేటర్లు ఆర్. కల్పనా యాదవ్, వాజిద్ హుస్సేన్, రాంనగర్ డివిజన్ అధ్యక్షుడు సయ్యద్ జుహేర్ హుస్సేన్, నియోజకవర్గ ఎన్నికల ఇన్‌చార్జిలు కె. గౌరీశంకర్, పొన్నాడ సుబ్రహ్మణ్యప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. అలాగే బుధవారం సతన్‌నగర్ డివిజన్‌లో ఆయన ప్రచారం నిర్వహించారు. సికింద్రాబాద్‌లో కాంగ్రెస్ విజయం ఖాయమని, రాష్ట్రంలో అమలు చేస్తున్న ఆరు గ్యారెంటీలపై ప్రజలు సంతోషంగా ఉన్నారని సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం అభ్యర్థి దానం నాగేందర్ అన్నారు. హస్తం గుర్తుకు ఓటు వేయాలని ప్రజలను కోరారు. మతతత్వ బీజేపీ, అవినీతి బీఆర్ఎస్ పాలనలో ప్రజలు అవస్థలు పడ్డారని అన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు కోసం నాయకులు, కార్యకర్తలు కష్టపడి పనిచేయాలని సూచించారు. 10 ఏళ్లుగా కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ హయాంలో పెట్రోల్, డీజిల్, నిత్యావసర వస్తువుల ధరలు పెరిగాయని, నిరుద్యోగం గతంలో ఎప్పుడూ లేనంతగా పెరిగిందన్నారు. రైతుల ఆదాయం డబుల్ చేస్తానన్న బీజేపీ రైతు చట్టాలు తీసుకువచ్చి వారిని మోసం చేసిందన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ సనత్‌నగర్ ఇన్‌చార్జి డాక్టర్ కోట నీలిమ, డాక్టర్ రవీందర్‌గౌడ్, డివిజన్ అధ్యక్షుడు నరేష్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. బీఆర్ఎస్‌లో ఉండగా కార్యకర్తలకు నామినేటెడ్ పదవులు కూడా ఇప్పించుకోలేకపోయాననిదానం నాగేందర్ అన్నారు. ఫిలింనగర్ 18 బస్తీల సంక్షేమ సంఘం అధ్యక్షుడు మామిడి నర్సింగరావు ఆధ్వర్యంలో పలు బస్తీలకు చెందిన బీఆర్ఎస్ నాయకులు సుధాకర్‌రెడ్డి, దీపా, గోపాల్‌నాయక్‌తో పాటు సుమారు మూడు వందల మంది దానం సమక్షంలో బుధవారం కాంగ్రెస్ లో చేరారు. వారందరికి కండువాలు కప్పి పార్టీలో ఆహ్వానించారు. ఈ సందర్భంగా దానం నాగేందర్ మాట్లాడుతూ.. బీఆర్ఎస్‌లో ఉండగా స్వేచ్ఛ కోల్పోయినట్టు చెప్పారు. ఏడున్నర సంవత్సరాల వ్యవధిలో కేసీఆర్‌ను కలిసింది ఐదుసార్లు మాత్రమేనని, కేటీఆర్‌ను కలిసింది కూడా తక్కువేనని తెలిపారు. కార్యకర్తలకు పార్టీ పదవులు కూడా ఇప్పించలేని పరిస్థితులు ఎదుర్కొన్నట్టు వివరించారు. కాంగ్రెస్?లో చేరిన తర్వాత స్వేచ్ఛ లభించిందన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి కష్టపడి పార్టీని అధికారంలోకి తీసుకువచ్చారని, కాంగ్రెస్‌ను మరింత బలోపేతం చేసేందుకే తాను పార్టీలో చేరినట్టు చెప్పారు. ఢిల్లీలో సోనియాగాంధీ కార్యాలయం నుంచి ఆదేశాలు అందడంతో ఎంపీగా పోటీ చేస్తున్నట్టు తెలిపారు. కష్టపడే వారికి గుర్తింపు ఇచ్చేందుకు తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. బస్తీల సంక్షేమ సంఘం అధ్యక్షుడు మామిడి నర్సింగరావుకు కార్పొరేషన్ లేదా ఎమ్మెల్సీ పదవి ఇప్పించనున్నట్టు ప్రకటించారు. సికింద్రాబాద్ పార్లమెంట్ పరిధిలో ఎక్కడకు వెళ్లినా తనకు ఆదరణ లభిస్తుందన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో విజయం సాధిస్తానని దానం ధీమా వ్యక్తం చేశారు.

## శ్రీ బావికి భద్రేశ్వర స్వామి జాతర బ్రహ్మోత్సవాలు ప్రారంభం.

**మే 4న రథోత్సవం... 5న లంకాదహనం.**

తాండూరు మే 1(జనంసాక్షి) తాండూరు పట్టణం నడిబొడ్డున కొలువుదీరిన శ్రీ బావి భద్రేశ్వర బ్రహ్మోత్సవాలలో భాగంగా మొదటి రోజు మంగళవారం రాత్రి పల్లకి స్వామివారి పల్లకి సేవ అత్యంత వైభవంగా నిర్వహించారు బద్వేశ్వరుడు ఉత్సవ విగ్రహంతో పల్లకి సేవ ఉజ్జయిని వేద పండితుల మధ్య, డప్పు కళాకారుల మధ్య సాంప్రదాయ నృత్య భజన మండలి మధ్య దేవాలయ నుండి బయలుదేరి రాచన్న దేవాలయం వరకు భక్తిశ్రద్ధలతో పల్లకి సేవను కొనసాగించారు. విద్యుత్ కాంతుల మధ్య సాంప్రదాయ నృత్యాల తో జరిగిన ఈ వేడుకఅందరిని అలరించింది. ఈ పల్లకి సేవలో మున్సిపల్ చైర్ పర్సన్ తాటికొండ స్వప్న, వీరశైవ సమాజం సభ్యులు, భక్తులు దేవాలయ నిర్వాహకులు, ఆలయ అర్చకులు పురోహితులు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# భాజాపాతోనే తెలంగాణ రాష్ట్ర సమగ్రాభివృద్ధి జరుగుతుంది

### భాజపా సీనియర్ నేత కసిరెడ్డి భాస్కర్ రెడ్డి



**శేరిలింగంపల్లి, మే 01 (జనంసాక్షి) :**
తెలంగాణ రాష్ట్ర సమగ్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమం భారతీయ జనతా పార్టీతోనే సాకారమవుతుందని, ఇందుకోసం త్వరలో జరగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో చేవెళ్ల భాజపా అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించడం ద్వారా పార్లమెంటు సీటును భారత ప్రధాని నరేంద్ర మోడీకి కానుకగా ఇవ్వాల్సిన అవసరం ఉందని బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, వికారాబాద్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి కసిరెడ్డి భాస్కర్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ మేరకు బుధవారం శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని పలు ప్రాంతాలలో భాజపా నాయకులు ఏర్పాటు చేసిన ఎన్నికల ప్రచార కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చేవెళ్ల పార్లమెంటు సీటు గెలుపే ప్రధాన లక్ష్యంగా పకడ్బందీ ప్రణాళికతో భాజాపా కార్యకర్తలు సైనికులవలె ముందుకు సాగాల్సిన అవసరం ఉందని వారు గుర్తు చేశారు. బిజెపి ఓటు బ్యాంకు విషయంలో హాయ్ ఆ డివిజన్ల నాయకులు, నియోజకవర్గస్థాయి కీలక నాయకుల పాత్ర ఎంతైనా అవసరం అన్నారు. ఆయా డివిజన్లలో సమావేశాలను ఏర్పాటు చేసి కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ఓవైపు ప్రజలలోకి బలంగా తీసుకెళ్తూనే మరోవైపు బూతు స్థాయిల్లో పార్లమెంట్ ఎన్నికల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాల్సిన అవసరాన్ని కసిరెడ్డి భాస్కర్ రెడ్డి ఎత్తి చూపారు. ఇతర పార్టీల నుండి భాజపాలో చేరి నాయకుల పై ప్రత్యేక దృష్టిని సారించాలని, ప్రజా సమస్యల పరిష్కారాన్ని ప్రధాన ఎజెండాగా తీసుకొని ప్రజలతో మమేకం అవ్వాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో 123 డివిజన్ బూతు అధ్యక్షులు శివ రత్నాకర్, 124 డివిజన్ బూత్ అధ్యక్షులు నూకల తవన్, కోఆర్డినేటర్ శోభా దుబే, నవీన్, హరి తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ బస్ ఫ్రీ ఇస్తే.. బీజేపీ వస్తే బాధలు ఫ్రీ

## సంక్షేమం సర్కారు కావాల్నా.. సంక్షోభం కావాల్నా? : శేరిలింగంపల్లి కాంగ్రెస్ రోడ్ షోలో రంజిత్ రెడ్డి

**శేరిలింగంపల్లి, మే 1 (జనంసాక్షి) :** తెలంగాణలో రేవంత్ ప్రభుత్వం మహిళలకు బస్సు సౌకర్యం ఫ్రీగా కల్పిస్తే, మోడీ సర్కారు బాధలు ఫ్రీగా కల్పిస్తుందని వాపోయారు. కాంగ్రెసు ప్రభుత్వంతో సంక్షేమం గ్యారెంటీ అని చెప్పగా, బీజేపీ వస్తే సంక్షోభం గ్యారెంటీ అని చెప్పారు. బుధవారం కాంగ్రెస్ పార్టీ శేరిలింగంపల్లిలో నిర్వహించిన రోడ్ షోలో కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ గడ్డం రంజిత్ రెడ్డి పాల్గొని ప్రసంగించారు. సీఎం రేవంత్‌కు అన్యాయంగా ఢిల్లీ పోలీసులతో నోటీసులను



ఇప్పించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వంపై పోరాడుతున్నందుకే రేవంత్‌రెడ్డిపై కేసులు పెట్టారని మండిపడ్డారు. ఒక్కసారి జైలుకు పంపినందుకే రేవంత్... ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రి అయ్యారని, మరి ఇప్పుడు ఢిల్లీ పోలీసులు తీసుకెళితే, ఇంకెంత స్థాయికి వెళతారో చూడాలన్నారు. తమకు గతంలో అండగా ఉన్నానని, ఇప్పుడు గెలిపిస్తే రెట్టించిన ఉత్సాహంతో మీకు మరిన్ని సేవలందిస్తానని తెలిపారు. గతంలో ఎంపీగా ఉన్న కొండా విశ్వేశ్వరరెడ్డి ఈ ప్రాంతానికి ఏం ఒరగబెట్టారని ప్రశ్నించారు. కరోనా సమయంలో ఆయన ఇంటి నుంచి బయటకే రాలేదని



విమర్శించారు. శానిటైజర్ పూసుకుని ఇంట్లో పడుకున్నారని చెప్పారు. ఆయన ఏ ఒక్కరికీ అపాయింట్‌మెంట్ ఇవ్వరని తెలిపారు. తాను మీకు తలలో నాలుకలా ఉంటానని... కష్ట నష్టాల్లో పాలుపంచుకుంటానన్నారు. అందుకే ఈ చేవెళ్ళ ప్రజలు విజ్ఞతతో ఆలోచించి ఓటేయాలని కోరారు.

**చేవెళ్లకి టైం ఇస్తున్న రేవంతన్నకు థ్యాంక్స్?**

తమ చేవెళ్ళ కోసం ఇన్ని గంటలు టైం ఇస్తున్న రేవంత్ అన్నకు థ్యాంక్స్ చెప్పారు. తమ కోసం ఇన్నిగంటలపాటు ఓపిగ్గా ఎదురు చూసిన అక్కలకు, అన్నలకు అందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఇదే ఓపికతో ఈనెల 13న కచ్చితంగా హస్తం గుర్తుకే ఓటేసి, తనను గెలిపించాలన్నారు.

# మేడే వేడుకల్లో పాల్గొన్న కొండా విశ్వేశ్వర్ రెడ్డి

**హైదరాబాద్, 1 మే (జనంసాక్షి) :** చేవెళ్ల ప్రజలకు మే డే శుభాకాంక్షలు తెలిపారు చేవెళ్ల బిజెపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి. తాండూరు నియోజకవర్గంలోని తాండూరు మార్కెట్ యార్డ్ లో నిర్వహించిన ప్రపంచ కార్మిక దినోత్సవ వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొండా విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ మే డే వేడుకలను కార్మికుల సమక్షంలో జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. మార్కెట్ లోని వర్తక సంఘం, హమాలీ సంఘం సభ్యులతో ముచ్చటించారు. కార్మికుల సంక్షేమం కోసం నరేంద్ర మోదీ సర్కారు చేస్తున్న సంక్షేమ పథకాలను వారికి వివరించారు. ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో భారతీయ జనతా పార్టీ చేపట్టిన ఆర్థిక విధానాలతో దేశం ఇవాళ గణనీయమైన ప్రగతిని సాధిస్తుందన్నారు.



త్వరలోనే ప్రపంచ ఆర్థిక రంగంలో భారత ఆర్థిక వ్యవస్థ మూడో స్థానాన్ని ఆక్రమిస్తుందని కొండా విశ్వేశ్వర్ రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు.

**వీరశైవ సమాజ్ ఆత్మీయ సమ్మేళనంలో కొండా..**

తాండూర్‌లో జరిగిన వీరశైవ సమాజ్ ఆత్మీయ సమ్మేళనం బిజెపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వీరశైవం స్థాపకుడు బసవేశ్వరుడు సమాజంలోని అంతరాలను ప్రశ్నించిన మహనీయుడని కొనియాడారు. ఆయన చూపిన మార్గం, ఆదర్శాలు, నడవడిక మేటి నాయకులకు మార్గదర్శకమని కొండా విశ్వేశ్వర్ రెడ్డి తెలిపారు. ఆయన ఆదర్శంగా తీసుకొని సమాజంలో మార్పు కోసం ప్రతి ఒక్కరు సేవా మార్గంలో పయనించాలని పిలుపునిచ్చారు. భారతీయ సంస్కృతి సాంప్రదాయాల పరిరక్షణకు భారతీయ జనతా పార్టీ నిత్యం పాటుపడుతుందని కొండా విశ్వేశ్వర్ రెడ్డి తెలిపారు. ఇక వీరశైవ సమాజ్ అధ్యక్షులు బస్వరాజ్ గారి నాయకత్వంలో 200 మంది సభ్యులు బిజెపిలో చేరారు. వారికి కొండా విశ్వేశ్వర్ రెడ్డి కాషాయ కండువాలు కాపీ సాధారంగా భారతీయ జనతా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమాల్లో భారతీయ జనతా పార్టీకి చెందిన తాండూరు నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బీజేపీ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించిన కొండా సంగీతారెడ్డి

**శేరిలింగంపల్లి, 1 మే (జనంసాక్షి) :** చేవెళ్ల బీజేపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి సతీమణి కొండా సంగీతారెడ్డి ఎన్నికల ప్రచారాన్ని హోరెత్తిస్తున్నారు.



సోమవారం శేరిలింగంపల్లి నియోజకవర్గంలో పర్యటించిన ఆమె.. మియాపూర్ లో భారతీయ జనతా పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. అనంతరం ప్రభాసీ ఒడియా శ్రామిక సమ్మేళనంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొండా సంగీతా రెడ్డి మాట్లాడుతూ.. దేశంలో మరోసారి నరేంద్రమోదీ నేతృత్వంలో భారతీయ జనతా పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయబోతోందని ధీమా వ్యక్తం చేశారు. దేశాభివృద్ధి కోసం అహర్నిశలు పని చేస్తున్న మోదీని మరోసారి ప్రధానిని చేయాలని ప్రజలంతా నిశ్చయించుకున్నారని ఆమె అన్నారు. చేవెళ్లలో కొండా విశ్వేశ్వర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని సంగీతారెడ్డి కోరారు. ఆయన గెలుపు ద్వారా స్థానికులు నిత్యం ఎదుర్కొంటున్న సమస్యలన్నింటికీ పరిష్కారం దక్కుతుందన్నారు. ఈ సమావేశంలో శేరిలింగంపల్లి బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

# అన్నదానంతో ఎంతో సంతృప్తి : డా.ముజీబ్



**హైదరాబాద్ (జనంసాక్షి) :** టీఎన్జీఓస్ యూనియన్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు అసద్ అన్వర్ మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్.సయ్యద్ మాజీదుల్లా హుస్సేని (ముజీబ్) ఆధ్వర్యంలో మెహదీ నవాబ్ జంగ్ క్యాన్సర్ ఆసుపత్రిలో మధ్యాహ్నం సుమారు 700 రోగుల సహాయకులకు అన్నదాన కార్యక్రమం చేశారు. కార్యక్రమంలో అసద్ అన్వర్ మెమోరియల్ ట్రస్ట్ కోశాధికారి సయ్యద్ అసద్ఉద్దీన్ హుస్సేని, జిల్లా సభ్యులు కే.ఆర్.రాజకుమార్ కుర్రాడి శ్రీనివాస్, శంకర్ ఏవి శ్రీధర్ మరియు ఆసుపత్రి యూనిట్ కార్యదర్శి చంద్రశేఖర్, మిత్రులు ఉస్మాని అలీ ఉస్మాని, ఏపీఆర్ఓ మహమ్మద్ వహీద్, మొహమ్మద్ ముస్తఫా షరీఫ్ మరియు హబీబ్ చావూస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ ముజీబ్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ మేడే శుభాకాంక్షలు తెలిపారు. ప్రత్యేకంగా మెహదీ నవాబ్ జంగ్ క్యాన్సర్ ఆస్పత్రిలో అన్నదానం చేయడం తనకు చాలా సంతృప్తి అని, రాష్ట్ర నలుమూల నుండి హైదరాబాదులోని ప్రఖ్యాత క్యాన్సర్ ఆసుపత్రికి నిరుపేదలు వస్తారని, మానవ సేవయే మాధవ సేవ అని తెలిపారు.

# శ్రమజీవుల కష్టానికి ప్రతిఫలం మే డే : డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్‌రెడ్డి

**సిటీబ్యూరో (జనంసాక్షి) :** కార్మిక సోదర సోదర మణులను శాలువాలతో ఘనంగా సన్మానించి, కేక్ కట్ చేసి, స్వీట్లు తినిపించి శుభాకాంక్షలు తెలిపిన జీహెచ్ఎంసి డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి దంపతులు. అంతర్జాతీయ కార్మిక దినోత్సవం



పురస్కరించుకొని తార్నాక డివిజన్‌లో కార్మికులు, శ్రామికులతో కలిసి ఐఎన్‌టీయూసీ జెండాను ఆవిష్కరించిన జీహెచ్ఎంసి డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి దంపతులు.. కార్మికులను ఆత్మీయంగా పలకరించి వారిని శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్మికుల ఐక్యత వర్ధిల్లాలి అని నినదించారు. వివిధ రంగాల్లో విధులు బాధ్యతలు నిర్వర్తిస్తున్న ఒప్పంద కార్మికులు తమ ఉద్యోగాలను రెగ్యులరైజ్ చేయాలనీ కోరగా.. సమస్యల్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం అయ్యేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం



మాట్లాడుతూ... శ్రమ జీవుల కష్టానికి ప్రతిఫలం దక్కిన రోజు అని గుర్తుచేశారు. ప్రగతికి బాటలు వేసే శ్రామిక కార్మిక శ్రమజీవులకు.. తమ చెమట బిందువులు ధారపోస్తూ దేశ ప్రగతికై నిరంతరం శ్రమిస్తున్న కార్మిక లోకానికి అంతర్జాతీయ కార్మిక



దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో టీటీయూసి గ్రేటర్ హైదరా బాద్ ప్రెసిడెంట్ పవన్ కళ్యాణ్, చల్లా లక్ష్మా రెడ్డి, మోతె నవీన్ రెడ్డి, అశోక్, కిరణ్ రెడ్డి, కార్మిక సంఘం నాయకులు, మహిళా కార్మికులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌తోనే సికింద్రాబాద్ ప్రజానీకం

- కాంగ్రెస్ అభ్యర్థి దానం నాగేందర్ గెలుపు ఖాయం
- జీహెచ్ఎంసి డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి

**హైదరాబాద్ (జనంసాక్షి) :** పార్లమెంట్ ఎన్నికల ప్రచార పర్వంలో భాగంగా సికింద్రాబాద్ అసెంబ్లీ నియోజకవర్గంలోని తార్నాక డివిజన్, మాణికేశ్వర్ నగర్‌లో ప్రచారంలో పాల్గొన్న ఎంపీ అభ్యర్థి దానం నాగేందర్, డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి, కంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆడేం సంతోష్ కుమార్. ఈ సందర్బంగా డిప్యూటీ మేయర్ ప్రచారంలో మాట్లాడుతూ... రాష్ట్రం అభివృద్ధి బాటలో నడవాలంటే ఎలాగైతే కాంగ్రెస్‌కు అధికారం అందించారో.. అదేవిధంగా దేశం అభివృద్ధి బాటలో ప్రగతి సాధించాలంటే అది కేవలం కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రాహుల్ గాంధీ ప్రధాని అయితేనే సాధ్యమన్నారు. సికింద్రాబాద్ నియోజకవర్గంలో ఏ పార్టీ గెలిస్తే ఆ పార్టీ కేంద్రంలో అధికారం చేపడుతుందనే ఒక సానుకూల సంకేతం ఉందన్నారు. ఈ దఫా కాంగ్రెస్ వెంటే ప్రజలు నిలబడాలని కోరుతున్నానన్నారు. ఈ కార్యక్రమంలో సికింద్రాబాద్ నియోజకవర్గ సీనియర్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, బూత్ ఇంచార్జిలు, ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.





# ప్రజాస్వామ్యం, రాజ్యాంగ పరిరక్షణకు నీలం మధును గెలిపించాలి

- జన సమితి అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరాం
- మెదక్‌లో రాజ్యాంగ పరిరక్షణ సదస్సులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నీలం మధుకు మద్దతు

**పటాన్‌చెరు/మెదక్ (జనంసాక్షి) :**

ప్రజాస్వామ్యం, రాజ్యాంగ పరిరక్షణకు అందరూ ఏకమై పార్లమెంట్ ఎన్నికలలో మెదక్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నీలం మధును గెలిపించాలని తెలంగాణ జన సమితి అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరాం విజ్ఞప్తి చేశారు. మెదక్ జిల్లా కేంద్రంలో బుధవారం తెలంగాణ జన సమితి ఆధ్వర్యంలో "రాజ్యాంగ పరిరక్షణ " నిర్వహించినసదస్సుకు ప్రొఫెసర్ కోదండరాం ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ముఖ్యంగా గత పదేళ్ల బిజెపి పాలనలో అసమానతలు తీవ్రంగా పెరిగిపోయాయని అన్నారు 70 కోట్ల మంది పేద ప్రజలు 15శాతంమాత్రమే సంపాదన కలిగిఉన్నారని తెలిపారు. ఇంత తీవ్రమైన ఆసమానతలు ఎన్నడూ లేవని స్పష్టం చేశారు. రైతులకు ఐదు లక్షల కోట్ల రుణమాఫీ చేయడానికి ప్రభుత్వం వద్ద డబ్బు లేదన్నారు. కానీ 30 లక్షల కోట్లు కార్పొరేటర్ రంగానికి రుణమాఫీ చేశారని చెప్పారు. అలాగే నిరుద్యోగం దాదాపు నాలుగు రేట్లు పెరిగిపోయిందన్నారు. వ్యవసాయం మీద వ్యవసాయ బడ్జెట్ 30శాతం తగ్గించింది, వ్యవసాయ సబ్సిడీ 43 శాతానికి తగ్గించిందన్నారు. జీఎస్టీతో దాదాపు 38 వేల కోట్లు అదనపు ఆదాయం వసూలు చేసిందని పేర్కొన్నారు. రాజ్యాంగాన్ని మారుస్తామని చెప్పి సంస్కరణలు సవరణ చేస్తామని చెప్పి మెజారిటీ కోసం 400 సీట్లు అడుగుతున్నారని తెలిపారు. అసమానతలు పెరగకుండా ఉండాలంటే బిజెపికి వ్యతిరేకంగా, కాంగ్రెస్ అనుకూలంగా ఓటు వేసి నీలం మధును గెలిపించాలని ప్రొఫెసర్ కోదండరాం అభ్యర్థించారు. ఇందుకోసం ప్రచార విస్తృతం చేసేందుకు అన్ని ప్రజా సంఘాలు, చిన్న పార్టీలతో మాట్లాడుతు న్నామని చెప్పారు. అందరినీ ఒక తాటిపైకి తీసుకొచ్చి మీటింగులు ఏర్పాటు చేయనున్నామని తెలిపారు. అలాగే ఎందుకుగాను కరపత్రాలను



కూడా పంపిణీ చేయనున్నామని వివరించారు. ఈ సమావేశంలో రైతు స్వరాజ్ వేదిక కన్వీనర్ కానుగంటి రవి, టిఆర్టిఎఫ్ మాజీ రాష్ట్ర అధ్యక్షులు కొండల్ రెడ్డి , టిపిటిఎఫ్ మెదక్ జిల్లా మాజీ అధ్యక్షులు ముత్యాలు, డిబి ఆనంద్, మైనారిటీ నాయకులు తాహిర్ బాయ్, షఫీ, ఎండి జాకీర్ మధుసూదన్ రెడ్డి, హనుమంత్ రెడ్డి పాపన్నపేట మాజీ జడ్పిటిసి మల్లప్ప, రామయంపేట్ మహిళా నాయకురాలు అశ్విని, రమేష్ గౌడ్, తెలంగాణ జన సమితి నాయకులు పాల్గొన్నారు





అందరి నుంచి
మద్దతు







## నేడు సిద్దిపేటకు సీఎం రేవంత్ రెడ్డి రాక



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గురువారం సిద్దిపేటకు విచ్చేస్తున్నారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సాయంత్రం నాలుగు గంటలకు సిద్దిపేట పట్టణంలో ఎంపీ అభ్యర్థి నీలం మధు రోడ్ షోతోపాటు కార్నర్ మీటింగ్‌లో పాల్గొననున్నారు. ఈ మేరకు సీఎం రాక సందర్భంగా రోడ్ షో స్థలం, హెలిపాడ్ స్థలాన్ని బుధవారం సాయంత్రం మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు, సిద్దిపేట ఇన్చార్జి పూజల హరికృష్ణ, గజ్వేల్ ఇంచార్జి తూముకుంట నరసింహారెడ్డి, చిట్టి దేవేందర్, కాంగ్రెస్ నాయకులు పరిశీలించారు.